RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 02 సంచిక : 362 సోమవారం 24-11-2025 పేజీలు : 8

## వాయు కాలుష్యంపై ఆగ్రహజ్వాలలు



### - బీజేపీ పాలిత ఢిల్లీలో మళ్లీ ప్రజల ఆందోళన.. పోలీసులపై పెప్పర్ స్ప్రే

న్యూఢిల్లీ: బీజేపీ ట్రిపుల్ ఇంజిన్ సర్కారు పాలిస్తున్న ఢిల్లీలో వాయుకాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో ప్రజలు నిరసనలకు దిగుతున్నారు. ఆదివారం చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతలకు దారితీసింది. ఆందోళన చేస్తున్న వారిని తొలగించడానికి ప్రయత్నించిన పోలీసులపై కొందరు పెప్పర్ స్ప్రే చల్లడంతో ముగ్గురు నలుగురు గాయపడ్డారు. వారిని రామ్ మనోహర్ లోహియా దవాఖానకి తరలించారు. అధ్వాన గాలి నాణ్యతను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలని కొందరు పౌరులు ఆదివారం ఇండియా గేట్ వద్ద ఆందోళన చేశారు. అయితే అక్కడ అందోళనకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని పంపించేశారు. దాంతో వారు సీ-హెక్సాగాన్ ప్రాంతానికి వెళ్లి అక్కడ ఉన్న బారికేడ్లను తొలగించడానికి ప్రయత్నించారు. తర్వాత రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తుండగా, వారిని తొలగించడానికి ప్రయత్నించిన పోలీసులపై హఠాత్తుగా పెప్పర్ స్ప్రే చల్లారు. ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



# మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి

## - సీఎం చంద్రబాబు

- పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
- వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తు చేసిన ముఖ్యమంత్రి
- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ
- ప్రశాంతి నిలయానికి 75 ఏళ్లు పూర్తి పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు



శ్రీ సత్యసాయి బాబా మానవ రూపంలో అవతరించిన దైవమని, ఆయన తన సామాజిక సేవ, ఆధ్యాత్మిక భావనలు, అహింసా మార్గంతో కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. "అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి.. ఎల్లప్పుడూ సాయపడు, ఎవరినీ నొప్పించకు" అనే బాబా బోధనలు విశ్వవ్యాప్తమని ఆయన అన్నారు. ఆదివారం పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ఒక గొప్ప సంకల్పంతో 1926 నవంబర్ 23న సత్యసాయి బాబా ఈ పుణ్యభూమిలో అవతరించారు. తన 86 ఏళ్ల జీవితాన్ని ఇక్కడే గడిపి, భగవాన్ సాయి తత్వాన్ని ప్రపంచానికి అందించారు.

2



## భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఆప్షన్ కాదు- అవసరం: మోదీ

- IBSA నేతల శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- దక్షిణాఫ్రికా అధ్యక్షుడితో సమావేశమైన ప్రధాని నరేంద్ర మోదీ

ఢిల్లీ : ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఒక ఎంపిక కాదని అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికా-IBSA నేతల శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచం విచ్ఛిన్నమై విభజనలతో కనిపిస్తున్న ఈ సమయంలో ఐక్యత, సహకారం, మానవత్వం అనే సందేశాన్ని IBSA అందించగలదని మోదీ చెప్పారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా-డ-సిల్వాలకు ఈ సమావేశంలో పలు ప్రతిపాదనలు చేశారు. భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికా దేశాల మధ్య భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడానికి NSA-స్థాయి సమావేశాన్ని సంస్థాగతీకరించాలని మోదీ ప్రతిపాదించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సమన్వయంతో ముందుకు సాగాలని, ఈ అంశంలో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదని చెప్పారు. మానవ కేంద్రీకృత అభివృద్ధిలో సాంకేతికతకు కీలక పాత్ర ఉందని ప్రధాని అన్నారు. మూడు దేశాల మధ్య యూపీఐ, కొవిన్ వంటి సాంకేతిక చొరవలను పంచుకోవడానికి వీలుగా డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రధాని ప్రతిపాదించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ దుర్వినియోగం కాకుండా అరికట్టేందుకు ప్రపంచ దేశాలన్ని ఒప్పందానికి ముందుకు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇలాంటి

మిగతా 2లో

## 'నాసిన్' కేంద్రంలో ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్... ఉపరాష్ట్రపతితో కలిసి హాజరైన మంత్రి లోకేశ్

- పాలసముద్రం నాసిన్ కేంద్రంలో ఉపరాష్ట్రపతి, మంత్రి లోకేశ్ పర్యటన
- వికసిత్ భారత్ నిర్మాణంలో సివిల్ సర్వెంట్లదే కీలకపాత్రన్న ఉపరాష్ట్రపతి
- పన్ను ఎగవేతదారులను కఠినంగా అరికట్టాలని అధికారులకు సూచన
- జీఎస్టీని చరిత్రాత్మక సంస్కరణగా అభివర్ణించిన సీపీ రాధాకృష్ణన్ బృంద స్ఫూర్తితో పనిచేయాలని యువ అధికారులకు దిశానిర్దేశం



2

## తెలంగాణ మంత్రుల వాట్సాప్ గ్రూపుపై హ్యాకర్ల పంజా... ఎస్బీఐ కేవైసీ పేరుతో మోసాలు



- తెలంగాణ మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులపై సైబర్ దాడి
- ఎస్బీఐ కేవైసీ అప్‌డేట్ పేరుతో మోసపూరిత సందేశాలు
- హానికరమైన ఏపీకే ఫైల్స్ ద్వారా వ్యక్తిగత వివరాల చోరీ
- గుర్తు తెలియని లింక్స్ క్లిక్ చేయొద్దని పోలీసుల హెచ్చరిక

2లో

## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు: సీఎం రేవంత్ రెడ్డి పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య
- తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన





హైదరాబాద్ : 'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్య సాయిబాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి

మిగతా 2లో



2లో

## భారత్ ఒక హిందూ దేశం : ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

## కర్ణాటక కాంగ్రెస్‌లో ముదురుతున్న సంక్షోభం.. రంగంలోకి అధిష్ఠానం



2లో



2లో

## బీహార్ ఎన్నికల్లో రిగ్గింగ్.. ప్రశాంత్ కిశోర్ సంచలన ఆరోపణలు

## ముంచుకొస్తున్న తుపాను ముప్పు

- బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం
- రాగల కొన్ని రోజుల్లో తుసానుగా మారే అవకాశం
- అండమాన్ నికోబార్ దీవులకు భారీ వర్ష సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక
- తుపాను గమనంపై ప్రస్తుతానికి వీడని అనిశ్చితి



2





## స్పీకర్ అనర్హత నోటీసులు : గడువు కోరిన ఎమ్మెల్యే దానం నాగేందర్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఉత్కంఠసమయం కోరుతున్న నేతలు
- ఇప్పటికే ఎనిమిది మంది ఎమ్మెల్యేల పిటిషన్లపై విచారణ పూర్తి
- దానం, కడియం శ్రీహరికి స్పీకర్ మూడోసారి నోటీసులు జారీ
- ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం ఆలస్యంపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు ధిక్కరణ నోటీసులు

2లో

# మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి: సీఎం చంద్రబాబు

**అమరావతి :** జ్ఞానాన్ని పంచి, సరైన మార్గాన్ని చూపించారు" అని స్మరించు కున్నారు. కేవలం 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవిక ఆలోచనలున్న వ్యక్తిగా బాబా ఉండేవారని తెలిపారు. 14 ఏళ్ల వయసులో, 1940 మే 23న, తన అసలు పేరు సత్యనారాయణ రాజును త్యజించి, తనను తాను 'సత్యసాయి'గా ప్రకటించుకున్నారని వివరించారు.

దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారని, కానీ సత్యసాయి ఈ పవిత్ర భూమిని ఎంచుకున్నారని అన్నారు. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిని ఆధ్యాత్మిక, దైవిక కేంద్రంగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు.సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో సత్యసాయి బాబా ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

1960లో సత్యసాయి సంస్థల స్థాపనతో ఆయన సేవలు విస్తృత రూపాన్ని సంతరించుకున్నాయని గుర్తుచేశారు. విశ్వశాంతి, విశ్వమానవ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని బాబా ఆకాంక్షించారని, అందుకే దేశవిదేశాల నుంచి ఎందరో సంపన్నులు, ప్రముఖులు స్వచ్ఛందంగా పుట్టపర్తికి వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారని తెలిపారు.

ఎక్కడా దొరకని ప్రశాంతతను వారు ఇక్కడ పొందారని చెప్పారు.సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి ఈ ప్రదేశమంతా నిండి ఉందని చంద్రబాబు అన్నారు. ప్రశాంతి నిలయాన్ని ఒక 'ఎనర్జీ సెంటర్' (శక్తి కేంద్రం)గా అభివర్ణించారు. సరిగ్గా 75 ఏళ్ల క్రితం ఇదే రోజున నిర్మించిన ప్రశాంతి నిలయం, ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా, భక్తుల కష్టనష్టాలకు పరిష్కార వేదికగా నిలిచిందని కొనియాడారు. 'మానవ సేవే మాధవ సేవ' అని విశ్వసించిన బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా తన సేవలను మరింత విస్తరించారని తెలిపారు. వైద్యం, విద్య, తాగునీరు, మానసిక సంతృప్తి వరకు ప్రతీదాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారని అన్నారు.

సత్యసాయి ట్రస్ట్ సేవలను వివరిస్తూ... 102 సత్యసాయి పాఠశాలల్లో 60,000 మంది విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల ద్వారా ప్రతిరోజూ 3,000 మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 1,600 గ్రామాల్లో రూ. 550 కోట్ల వ్యయంతో 30 లక్షల మందికి పైగా ప్రజల దాహార్తిని తీర్చారని, చెన్నై తాగునీటి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ. 250 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. నేడు సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2,000 కేంద్రాలతో విస్తరించిందని, సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ప్రపంచవ్యాప్తంగా 10 జోన్లలో సాయి తత్వాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు.

సత్యసాయి సంస్థల్లో 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉండటం గర్వకారణమని అన్నారు. సత్యసాయి సేవలను ప్రపంచానికి చాటిచెప్పేందుకే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా అధికారికంగా శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం ఆధ్యాత్మిక సంబరాలకు వేదికైంది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలతో పాటు, ఈ ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటై 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదివారం జరిగిన ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

తొలుత వారు సత్యసాయి మహా సమాధిని దర్శించుకుని నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ సత్యసాయి బోధనలు, ఆయన స్ఫూర్తితో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో పాటు 'లవ్ ఆల్, సర్వ్ ఆల్.. హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్' అనే సిద్ధాంతంతో సత్యసాయి బాబా కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని చంద్రబాబు అన్నారు.

86 ఏళ్ల తన జీవన ప్రయాణంలో విశ్వశాంతిని, సకల జనుల సంక్షేమాన్ని ఆకాంక్షించారని గుర్తుచేశారు. డబ్బు, పదవి ఉన్నా లభించని ప్రశాంతత పుట్టపర్తిలో దొరుకుతుందని, అందుకే దేశ విదేశాల నుంచి ఎందరో ప్రముఖులు ఇక్కడికి వచ్చి ఆయన మార్గాన్ని అనుసరించారని చెప్పారు. ప్రశాంతి నిలయం ఒక గొప్ప ఎనర్జీ సెంటర్ అని అభివర్ణించారు.

మానవ సేవే మాధవ సేవగా భావించి 1960లో సత్యసాయి సంస్థలను స్థాపించి సేవలకు రూపమిచ్చారని సీఎం వివరించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, తాగునీరు వంటి రంగాల్లో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. 102 పాఠశాలల ద్వారా 60 వేల మందికి ఉచిత విద్య, ఆసుపత్రుల ద్వారా రోజుకు 3 వేల మందికి ఉచిత వైద్యం అందుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో రూ.550 కోట్లతో 1600 గ్రామాలకు తాగునీరు అందించారని, ఒక్క చెన్నై నగరానికే రూ.250 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. నేడు 140 దేశాల్లో 2 వేల కేంద్రాలతో, 7.50 లక్షల మంది సేవా సభ్యులతో సత్యసాయి సంస్థలు విస్తరించడం గర్వకారణమని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇదే విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. సత్యసాయి బోధనలతో వసుధైక కుటుంబ భావనను నిలబెట్టుకుందామని పిలుపునిచ్చారు.

# భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఆప్షన్ కాదు- అవసరం: మోదీ

కీలకమైన సాంకేతికతను ఆర్థికంగా కాకుండా మానవ కేంద్రీకృతంగా తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు. జీ20 శిఖరాగ్ర సమావేశంలో మూడో సెషన్‌లో మాట్లాడిన మోదీ, ఈ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ అప్లికేషన్లు జాతీయంగా కంటే అంతర్జాతీయంగా ఉండాలని సూచించారు. "ప్రపంచ శ్రేయస్సు కోసం ఉపయోగించుకోవాలి. అయితే దీని దుర్వినియోగాన్ని నిరోధించాలని మనమందరం ఒప్పందం చేసుకోవాలి. డీప్‌ఫేక్‌లు, నేరాలుకు ముఖ్యంగా ఉగ్రవాద కార్యకలాపాల్లో వాడకంపై కఠినమైన పరిమితులు విధించాలి. ఇందుకోసం ప్రభావవంతమైన మానవ పర్యవేక్షణ, పారదర్శకతతో భద్రతా చర్యలు చేపట్టాలి. కొన్ని ప్రధాన సూత్రాల ఆధారంగా పై ప్రపంచ ఒప్పందం సృష్టించాలి. మానవ సామర్థ్యాలను పెంచాలి. కానీ నిర్ణయం తీసుకునే అంతిమ బాధ్యత ఎల్లప్పుడూ మానవులతోనే ఉంటుంది." అని మోదీ అన్నారు.

**దక్షిణాఫ్రికా అధ్యక్షుడితో సమావేశమైన ప్రధాని నరేంద్ర మోదీ**

అంతకుముందు జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసాతో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆహార భద్రత, ఏఐ వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ఇరు దేశాధినేతలు చర్చించారు. మోదీ-రామఫోసా మధ్య ఫలప్రదమైన సమావేశం జరిగిందని భారత్ విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. నూతన సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాలు పెంచేందుకు ఇరు దేశాధినేతల మధ్య చర్చ జరిగినట్లు భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. దక్షిణాఫ్రికాలో భారత్ కంపెనీల కార్యకలాపాలు పెరుగుతుండటాన్ని ఇరువురు నాయకులు స్వాగతించారని చెప్పారు. స్టార్టప్ రంగంలో పెట్టుబడులను సులభతరం చేసేందుకు ఇరు దేశాధినేతలు ఓ అంగీకారానికి వచ్చారని స్పష్టం చేశారు. ఈ ఏడాది జీ20 సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధాని మోదీ దక్షిణాఫ్రికా అధ్యక్షుడికి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు. అటు రామఫోసాతో అద్భుతమైన సమావేశం జరిగిందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు : సీఎం రేవంత్ రెడ్డి
# పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు.

సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

# భారత్ ఒక హిందూ దేశం: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

- దండయాత్రల రోజులు పోయాయి, రామాలయంపై జెండా ఎగిరిందన్న భగవత్
- భౌతిక సంపద పెరిగినా సమాజంలో నైతికత లోపించిందని వ్యాఖ్యలు
- సమస్యలకు భగవద్గీతలోనే పరిష్కారం ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్
- లక్నోలో జరిగిన కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరు

భారత్ ఒక హిందూ సమాజమని, ఇది ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన 'దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ.. భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. "ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల నుంచి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశారు. భారతదేశ చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామమందిరంపై కాషాయ పతాకాన్ని ఎగురవేశాం," అని ఆయన అన్నారు. ఎన్ని అణచివేతలు ఎదురైనా దేశ సాంస్కృతిక గుర్తింపు చెక్కుచెదరలేదని తెలిపారు. పౌరులందరూ ధర్మం, కర్తవ్యం, సేవ, త్యాగం వంటి విలువలను అలవరచుకోవాలని భగవత్ పిలుపునిచ్చారు. 1857 సిపాయిల తిరుగుబాటు అమరవీరులు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితకాలంలో విజయాన్ని చూడకపోయినా, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు.

# స్పీకర్ అనర్హత నోటీసులు: గడువు కోరిన ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తనకు స్పీకర్ పంపిన అనర్హత నోటీసులపై స్పందించేందుకు మరికొంత గడువు కావాలని కోరారు. ఈ మేరకు ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు లేఖ రాశారు.

హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగేందర్, ఎన్నికల్లో తమ పార్టీ తరఫున గెలిచి, కాంగ్రెస్‌లో చేరారంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ మేరకు స్పీకర్ ఆయనకు నోటీసులు జారీ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి, 2024లో కాంగ్రెస్‌లోకి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. వీరిలో 8 మంది ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, కృష్ణ మోహన్ రెడ్డి, జి. మహిపాల్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకటరావుల పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే ఇరుపక్షాల వాదనలు విని తీర్పును రిజర్వ్‌లో పెట్టారు.

తాజాగా దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు నవంబర్ 20న స్పీకర్ మూడోసారి నోటీసులు జారీ చేసి, నవంబర్ 23లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. అయితే, కడియం శ్రీహరి తర్వాత ఇప్పుడు దానం నాగేందర్ కూడా గడువు కోరారు. తాము పార్టీ మారలేదని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశామని ఈ ఎమ్మెల్యేలు వాదిస్తున్నారు. కానీ, నాగేందర్ కాంగ్రెస్ టికెట్‌పై సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేసిన విషయాన్ని, తన కుమార్తె కావ్య తరఫున కడియం శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేసిన విషయాన్ని బీఆర్ఎస్ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లింది.

# బీహార్ ఎన్నికల్లో రిగ్గింగ్.. ప్రశాంత్ కిశోర్ సంచలన ఆరోపణలు

- ఆధారాలు లేవు కానీ తన ఆరోపణలు మాత్రం నిజమేనన్న పీకే
- ఎక్కడో ఏదో తప్పు జరిగిందని సందేహం వ్యక్తం చేసిన జన్ సురాజ్ పార్టీ చీఫ్
- ఎన్నికల ముందు మహిళలకు రూ.10 వేలు పంచడంపై అధికార పార్టీపై ఫైర్

**బీహార్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ (జేఎస్పీ) ఒక్క సీటు కూడా గెల్చుకోకపోవడంపై ఆ పార్టీ చీఫ్, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ తాజాగా మరోమారు స్పందించారు. మొన్నటి ఎన్నికల్లో ఎక్కడో ఏదో తప్పు జరిగిందని సందేహం వ్యక్తం చేశారు. పోలింగ్ కు ముందు తమ బృందం సేకరించిన ప్రజాభిప్రాయానికి, ఎన్నికల ఫలితాలకు అస్సలు సంబంధమే లేదని చెప్పారు. ప్రజాభిప్రాయానికి పూర్తి వ్యతిరేకంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. అయితే, ఈ విషయాన్ని నిరూపించేందుకు తనవద్ద సరైన ఆధారాలు లేవని కూడా ఆయన చెప్పారు. తన పార్టీ ఒక్క సీటును కూడా గెల్చుకోలేకపోవడం తనకు బాధ కలిగించిందని అన్నారు. ఈ ఓటమితో తన రాజకీయ జీవితం ముగిసిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. వచ్చే ఐదేళ్లు బీహార్ లోనే ఉంటానని, ప్రజల్లోకి వెళతానని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. ఈవీఎంలను మార్చారని ఆరోపించాలంటూ తనను కొందరు కోరుతున్నారని ప్రశాంత్ కిశోర్ మీడియాకు తెలిపారు. అయితే, ఓటమి పాలైన తర్వాత ప్రతీ అభ్యర్థి చేసే ఆరోపణలు ఇవేనని అన్నారు. అదే సమయంలో ప్రజలకు అస్సలు పరిచయమే లేని పార్టీలకు కూడా లక్షలాది ఓట్లు పోలవడంపై తనకు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనేందుకు ప్రస్తుతానికి తన వద్ద ఆధారాలు లేవని ఆయన వివరించారు.అయితే, ప్రాథమికంగా ఏదో జరిగిందనేది మాత్రం స్పష్టమని, అదేంటనేదానికి ప్రస్తుతం తన వద్ద సమాధానం లేదన్నారు. క్షేత్రస్థాయిలో చాలా విషయాలు పొంతన కుదరడం లేదని ఆయన చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అధికార ఎన్డీయే కూటమి రాష్ట్రంలోని మహిళలకు రూ.10 వేలు పంచడంపై ప్రశాంత్ కిశోర్ విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఆ పథకం తీసుకురాకుంటే ఎన్డీయే కూటమి ఘోరంగా ఓటమి పాలయ్యేదని పీకే అభిప్రాయపడ్డారు.

# 'నాసిన్' కేంద్రంలో ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్... ఉపరాష్ట్రపతితో కలిసి హాజరైన మంత్రి లోకేశ్

శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ కేంద్రంలో సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ అధికారులను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, 'వికసిత్ భారత్' నిర్మాణంలో సివిల్ సర్వెంట్లు కీలకపాత్ర పోషించాలని, దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జీఎస్టీని ఒక చరిత్రాత్మక సంస్కరణగా అభివర్ణించిన ఆయన, ఇది భారత పరోక్ష పన్నుల వ్యవస్థను ఎంతో సరళీకృతం చేసిందన్నారు. పన్ను ఎగవేతదారులను కఠినంగా అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సమాజ ప్రయోజనాల కోసం రూపొందించిన చట్టాలను కచ్చితంగా అమలు చేసినప్పుడే వాటి ఫలాలు ప్రజలకు అందుతాయని తెలిపారు. అధికారులు వ్యక్తిగత ప్రతిభ కంటే బృంద ప్రతిభకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమష్టి కృషితోనే గొప్ప లక్ష్యాలను సాధించగలమని అన్నారు.

నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి '%ఐ+గా% కర్మయోగి' ప్లాట్‌ఫాం ఒక అద్భుతమైన వేదిక అని ప్రశంసించారు. వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వాలని, నూతన సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని యువ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024లో ఈ నాసిన్ ప్రాంగణాన్ని ప్రారంభించిన విషయాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. అప్పటి నుంచి ఈ కేంద్రం కస్టమ్స్, జీఎస్టీ పరిపాలనలో దేశంలోనే ఒక ప్రముఖ శిక్షణా సంస్థగా మారిందని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి దార్శనిక నాయకుల వల్లే బలమైన, ఆత్మనిర్భర్ భారత్‌కు పునాదులు పడ్డాయని, వారి స్ఫూర్తితో అధికారులు ముందుకు సాగాలని అన్నారు. అంతకుముందు నాసిన్ కేంద్రానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, మంత్రి లోకేశ్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి కార్యదర్శి అమిత్ ఖరే, నాసిన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో ముదురుతున్న సంక్షోభం.. రంగంలోకి అధిష్ఠానం

- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేతో భేటీ అయిన కర్ణాటక సీఎం సిద్ధరామయ్య
- నాయకత్వ మార్పు ఊహాగానమేనని కొట్టిపారేసిన సీఎం
- అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ

**కర్ణాటక :** కర్ణాటక రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు తీవ్రమైన నేపథ్యంలో శనివారం సీఎం సిద్ధరామయ్య కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో బెంగళూరులో సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాత సిద్ధరామయ్య మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత అంశాలు, స్థానిక సంస్థల ఎన్నికలపైనే చర్చించామని, నాయకత్వ మార్పు ప్రస్తావన రాలేదని స్పష్టం చేశారు. సీఎం మార్పు అనేది కేవలం మీడియా సృష్టేనని ఆయన కొట్టిపారేశారు. అయితే, అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. "ఎమ్మెల్యేలు ఎక్కడికైనా వెళ్లొచ్చు. కానీ చివరికి అధిష్ఠానం ఏది చెబితే అది మేమంతా అంగీకరించాలి. అది నేనైనా, డీకే శివకుమార్ అయినా సరే" అని ఆయన పేర్కొన్నారు. అధిష్ఠానం పిలిచినప్పుడు ఢిల్లీ వెళ్తానని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయిన నేపథ్యంలో, సీఎం పదవిని పంచుకోవాలన్న ఒప్పందం ఉందని కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ వర్గం వాదిస్తోంది. ఈ క్రమంలోనే ఆయన వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఇటీవల ఢిల్లీ వెళ్లి అధిష్ఠానాన్ని కలిశారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి ప్రభుత్వం, పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని నిఘా వర్గాలు కూడా నివేదిక ఇచ్చినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో ఖర్గే.. సిద్ధరామయ్యను ఢిల్లీకి రావాలని ఆహ్వానించారు. మరోవైపు, ఈ రాజకీయ సంక్షోభాన్ని ఎన్డీయే తనకు అనుకూలంగా మలుచుకుంటోంది. కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మాట్లాడుతూ.. కర్ణాటకలో ఊహించని రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటాయని, కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలు తారస్థాయికి చేరాయని ఆరోపించారు. స్థానిక ఎన్నికల లోపు ఈ ప్రతిష్ఠంభనకు తెరదించాలని, పాలనను గాడిలో పెట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# తెలంగాణ మంత్రుల వాట్సాప్ గ్రూపుపై హ్యాకర్ల పంజా... ఎస్బీఐ కేవైసీ పేరుతో మోసాలు

**హైదరాబాద్ :** తెలంగాణలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. ఈసారి ఏకంగా రాష్ట్ర మంత్రులనే లక్ష్యంగా చేసుకుని వారి వాట్సాప్ మీడియా గ్రూపులను హ్యాక్ చేశారు. ఎస్బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కేవైసీ అప్‌డేట్ పేరుతో సాగుతున్న ఈ మోసం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు.

**మోసం ఎలా జరుగుతోంది?**

హ్యాకర్లు అత్యంత పకడ్బందీగా ఈ దాడికి పాల్పడ్డారు. ముందుగా మంత్రులు, వారి మీడియా సిబ్బంది ఉన్న వాట్సాప్ గ్రూపుల్లోకి వివిధ మార్గాల్లో చొరబడ్డారు. ఆ తర్వాత గ్రూప్ పేరు, డీపీ (డిస్‌ప్లే పిక్చర్)లను ఎస్బీఐ బ్యాంకు అధికారిక లోగో, పేరుతో మార్చేశారు. దీంతో గ్రూపులోని సభ్యులు దాన్ని నిజమైన సందేశంగా భ్రమపడేలా చేశారు. అనంతరం, "మీ ఎస్బీఐ ఖాతాకు ఆధార్ నంబర్ అప్‌డేట్ కాలేదు. ఈ-కేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయకపోతే ఈ రాత్రికి మీ ఖాతా శాశ్వతంగా బ్లాక్ అవుతుంది" అంటూ గ్రూపులో నకిలీ సందేశాలు పంపించారు. ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవడానికి అంటూ ఓ ఏపీకే ఫైల్ లింక్‌ను కూడా షేర్ చేశారు. ఈ ఏపీకే ఫైల్ అత్యంత ప్రమాదకరమైన మాల్‌వేర్ అని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఈ లింక్‌ను క్లిక్ చేసి, ఆ ఫైల్‌ను తమ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేస్తే వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, లాగిన్ పాస్‌వర్డ్‌లు మొత్తం హ్యాకర్ల చేతికి చిక్కుతాయి. తద్వారా బ్యాంకు ఖాతాలను పూర్తిగా ఖాళీ చేసే ప్రమాదం పొంచి ఉంది.

**పోలీసుల హెచ్చరికలు..** ఈ ఘటనపై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీలక సూచనలు జారీ చేశారు. ఎస్బీఐ లేదా మరే ఇతర బ్యాంకు పేరుతో వచ్చే ఏపీకే ఫైల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని స్పష్టం చేశారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయరాదని సూచించారు. ఒకవేళ పొరపాటున ఎవరైనా ఇలాంటి ఫైల్స్‌ను ఓపెన్ చేసి ఉంటే, ఆందోళనతో తమ బ్యాంకు ఖాతా బ్యాలెన్స్ చెక్ చేయకుండా, వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా 15531కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఇటీవల కాలంలో 'డిజిటల్ అరెస్ట్', ఆధార్/పాన్ అప్‌డేట్ వంటి పేర్లతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేశారు. మంత్రులు, వారి సిబ్బంది తమ వాట్సాప్ గ్రూపులు, ఖాతాలను పునరుద్ధరించుకునే పనిలో నిమగ్నమయ్యారు.

# ముంచుకొస్తున్న తుపాను ముప్పు

బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొస్తోంది. మలక్కా జలసంధి, దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 24 గంటల్లో వాయుగుండంగా, ఆ తర్వాత తుపానుగా బలపడనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపానుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సూచించిన 'సెన్యార్' అనే పేరును ఖరారు చేయనున్నారు. అరబిక్ భాషలో 'సెన్యార్' అంటే 'సింహం' అని అర్థం. ఈ నేపథ్యంలో ఏపీ, తమిళనాడు, ఒడిశా, బెంగాల్ వంటి తీర ప్రాంత రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. తుపాను గమనం, దాని ప్రభావంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**దశలవారీగా బలపడనున్న వ్యవస్థ...** ప్రస్తుతం సుస్పష్టంగా కొనసాగుతున్న అల్పపీడన ప్రాంతం, పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. వాయుగుండంగా మారిన తర్వాత, కేవలం 48 గంటల వ్యవధిలోనే ఇది మరింత బలపడి తుపానుగా రూపాంతరం చెందుతుందని స్పష్టం చేశారు. తుపాను ఏర్పడే అవకాశాలు గణనీయంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, ఐఎండీ శనివారం ఒక ప్రత్యేక సందేశాన్ని జారీ చేసింది. ఇలాంటి హెచ్చరికలు జారీ చేయడం వాతావరణ శాఖ ప్రోటోకాల్‌లో ఒక భాగం. వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయని చెప్పడానికి ఇది ఒక సంకేతం.

**అధికార యంత్రాంగం అప్రమత్తం...** ఈ వాతావరణ మార్పులను తాము నిశితంగా గమనిస్తున్నామని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. ఈ వ్యవస్థ వాయుగుండంగా మారిన క్షణం నుంచి ప్రతి 6 గంటలకు ఒకసారి, తుపానుగా రూపాంతరం చెందిన తర్వాత ప్రతి 3 గంటలకు ఒకసారి ప్రత్యేక బులెటిన్లను విడుదల చేస్తామని ఆయన వివరించారు. దీనివల్ల ప్రజలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఇవి ప్రాథమిక హెచ్చరికలు మాత్రమేనని, తుపాను తీరం దాటే ప్రదేశం, సమయంపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని అన్నారు.

**అండమాన్‌కు భారీ వర్ష సూచన...** తుఫాను ప్రభావంతో నవంబర్ 22 నుంచి 27 వరకు అండమాన్, నికోబార్ దీవుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. అల్పపీడన వ్యవస్థ బలపడే కొద్దీ గాలి వేగం మరింత పెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల మత్స్యకారులు తక్షణమే సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తిరిగి రావాలని సూచించింది.

**గమనంపై వీడని ఉత్కంఠ...** ప్రముఖ ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ వెదర్ కూడా ఈ వ్యవస్థ తుపానుగా మారుతుందని అంచనా వేసింది. అయితే, దాని మార్గంపై ఇప్పటికీ అనిశ్చితి నెలకొందని స్కైమెట్ చీఫ్ జి.పి. శర్మ పేర్కొన్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఈ తుపాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరాలను వదిలిపెట్టి, పశ్చిమ బెంగాల్ లేదా బంగ్లాదేశ్ వైపు పయనించే అవకాశాలు ఉన్నాయని ఆయన విశ్లేషించారు.

అయినప్పటికీ, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుల గమనాన్ని ముందుగా అంచనా వేయడం చాలా కష్టమని, అల్పపీడన వ్యవస్థ మరింత బలపడ్డాకే దాని మార్గంపై ఒక స్పష్టత వస్తుందని తెలిపారు. భారతదేశ ప్రధాన భూభాగంపై దాని ప్రభావం ఏ మేరకు ఉంటుందో చెప్పడానికి మరికొన్ని రోజులు పడుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు అనవసరమైన ఆందోళనకు గురికావొద్దని, అధికారిక ప్రకటనల కోసం వేచి చూడాలని సూచించారు.

## ప్రారంభమైన అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్




**తొలిఅక్షరం నవంబర్ 23 నర్సంపేట పట్టణం:**నర్సంపేట పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించిన పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతిరోజు కళాశాలకు వెళ్లలేని విద్యార్థుల కోసం కార్యకలాపాలను నిర్వహించుకుంటూ నే సెలవు దినాలలో విద్యను నేర్చుకునే విధంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇలాంటి అవకాశాన్ని కల్పిస్తుందని కావున ప్రతి విద్యార్థి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో ని బాగా కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని సూచించారు, కోఆర్డినేటర్ డాక్టర్ వి. పూర్ణచందర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణను కలిగి ఉండి నిరంతరం కష్టపడడం మూలంగా తాము అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా చేరుకోవచ్చని వివరించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దివ్య.ఆఫీస్ సిబ్బంది, కె.నరేష్, బి.శివ పాల్గొన్నారు

## ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం లో భాగంగా చీరల పంపిణీ కార్యక్రమం. ముఖ్య అతిథిగా మాదారపు చరణ్ మండలప్రచార కార్యదర్శి.



**తొలిఅక్షరం నవంబర్ 23 (ఆదివారం)చెన్నారావుపేట:**మండల కేంద్రంలోని స్థానిక లింగగిరి గ్రామంలో,తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టత్మక ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం లో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ చీరల పంపిణీకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు, మంద చిన్న సోమయ్య,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంద,సి సి ఓరుగంటికట్టయ్య,ఉపాధక్షులు సదయ్య,మాజీ సర్పంచి గణేషు,మాజీ అధ్యక్షులు చిందం కుమార్,చీకటి రాజు సప్పిన నరేష్,మల్లం వేణు పసునూరి ప్రణయ్,బూడిది కుమార్,పులి శోభన్, మాదారపు రఘు,మాదారపు ఎనోస్,ముదురుకోళ్ల యాకన్న, కుక్కల రాజు,మహిళ సంగం అధ్యక్షులు,సి ఏ లు,సి ఓ లు, పలువురు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట అంబేద్కర్ నూతన మండల కమిటీ ఎన్నిక





**తొలిఅక్షరం/నవంబర్ 23 (ఆదివారం)చెన్నారావుపేట:**మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడంజరిగింది ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య. పిలుపును ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయ ఆవరణంలో నర్మెట్ట యాదగిరి ఆధ్వర్యంలో,మాదారపు మాణిక్యం, అధ్యక్షతన అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ లో భాగంగా చెన్నారావుపేట్ మండల ఉప అధ్యక్షులు గా ఆకులపెల్లి రవికుమార్,మండల సహాయ కార్యదర్శిగా బరిగెల మహేష్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో రూపిక శ్రవణ్, ములుగూరి స్వామి, ఆకులపెల్లి అజయ్, కన్నం సందీప్,రాఘవ,వంశీ, సంజయ్,అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 23:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కళ్యాణ మండపంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చేతుల మీదుగా జరిగింది.ఈ సమావేశం లో రాష్ట్ర మాహిళా కార్పొరేషన్ డెవలప్ మెంట్ చైర్మన్ బండ్రు శోభారాణి,డీఆర్డీఓ టి నాగిరెడ్డి, డీపీఎం రవీందర్,మార్కెట్ చైర్మన్ విమల,తహసీల్దార్ వి లావణ్య, జిల్లా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి,మండల ఏపీఎం నర్సింహ, సీసీలు కోమురయ్య,హరిబాబు, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాల్లు,మహిళ సంఘాల సభ్యులు,ఎంఎస్ సిబ్బంది, వివోఏలు పాల్గొన్నారు.

# బీసీలకు మొండి చేయి! 42% రిజర్వేషన్ ప్రక్రియపై నీలినీడలు

**-ఇనుగుర్తి మండల సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో 'బీసీ శూన్యం' - ప్రతిష్టాత్మక హామీ గాలికి!**
**-మండల ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు: రిజర్వేషన్ల కేటాయింపులో అన్యాయంపై చర్చోపచర్చలు.**
**-అధికారుల నిర్ణయంపై అనుమానాలు: బీసీ రిజర్వేషన్లు ఎందుకు అమలు కాలేదు? స్పష్టతనివ్వాలని డిమాండ్.**




**తొలి అక్షరం ఇనుగుర్తి, నవంబర్ 23:**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీ ఆచరణలో ఏమాత్రం అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు ఇనుగుర్తి మండలంలో బలంగా వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ఇటీవల విడుదల చేసిన సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో మండలంలోని బీసీ వర్గాలకు పూర్తిగా మొండిచేయి చూపినట్లు స్పష్టమైంది. ఈ నిర్ణయం మండల ప్రజల్లో, ముఖ్యంగా వెనుకబడిన తరగతుల (బీసీ) నాయకుల్లో తీవ్ర నిరాశ, ఆగ్రహాన్ని రేకెత్తించింది.

**అమలుకు నోచుకోని 42% హామీ**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. దీనిని ప్రభుత్వం ఒక ముఖ్యమైన అడుగుగా, సామాజిక న్యాయ సాధనగా అభివర్ణించింది. అయితే, ఆదివారం అధికారులు పూర్తి చేసిన ఇనుగుర్తి మండల సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో ఈ హామీ ఆచరణలో మాత్రం శూన్యంగా కనిపిస్తోంది.

**రిజర్వేషన్ల కేటాయింపులో బీసీ శూన్యం**

ఇనుగుర్తి మండలంలో మొత్తం 13 గ్రామపంచాయతీలు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిబంధనల మేరకు అధికారులు ఈ పంచాయతీలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈ కేటాయింపుల వివరాలు పరిశీలిస్తే...

జనరల్ కేటగిరీ (General): 4 స్థానాలు
ఎస్సీ కేటగిరీ (SC): 2 స్థానాలు
ఎస్టీ కేటగిరీ (ST): 7 స్థానాలు
బీసీ కేటగిరీ (BC): సున్నా (0) స్థానాలు

మొత్తం 13 స్థానాలకు గాను, బీసీ వర్గానికి ఒక్క స్థానం కూడా కేటాయించకపోవడంపై మండల ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. జనరల్ కేటగిరీలో స్త్రీలకు, పురుషులకు స్థానాలు కేటాయించారు కానీ, ప్రభుత్వ హామీ మేరకు బీసీలకు ప్రత్యేక స్థానాలు మాత్రం లేకపోవడం అన్యాయమని వారు వాపోతున్నారు.

**సామాజిక న్యాయంపై చర్చ**

"బీసీల సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యంపై ప్రభుత్వం కేవలం మాటలే చెబుతోంది తప్ప చేతల్లో చూపడం లేదు," అని మండలంలోని పలువురు సీనియర్ నాయకులు వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ జనాభా అధికంగా ఉన్న నేపథ్యంలో, స్థానిక సంస్థల్లో వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వకుంటే సామాజిక న్యాయం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల ప్రక్రియ అనేది ఒక పారదర్శకమైన, చట్టబద్ధమైన పద్ధతిలో జరగాలి. ఏ ఒక్క వర్గానికి అన్యాయం జరగకుండా, జనాభా ప్రాతిపదికన, గత ఎన్నికల రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకుని రొటేషన్ పద్ధతిలో కేటాయింపులు చేయాలి. అయితే, ఇనుగుర్తి మండలంలో బీసీలకు ఒక్క స్థానం కూడా కేటాయించకపోవడంపై రిజర్వేషన్ల ప్రక్రియలో లోపాలున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు దీనిపై తక్షణమే స్పష్టతనిచ్చి, బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ రిజర్వేషన్ల ప్రక్రియపై అధికారికంగా అభ్యంతరాలు, ఫిర్యాదులు తెలియజేయడానికి మండల నాయకులు సిద్ధమవుతున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల లక్ష్యాన్ని సాధించాలంటే, ఈ లోపాన్ని ప్రభుత్వం తక్షణమే సరిదిద్దాలని, లేకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలు తప్పవని బీసీ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

# రెండు పడవల్లో కాలేసిన కాంగ్రెస్ బడా నాయకుడు

**నెల్లికుదుర్-ఇనుగుర్తిలో రాజకీయ కలకలం!**
**- ఒక మండలంలో ప్రత్యర్థి పార్టీకే అండ.. మరో మండలంలో కాంగ్రెస్ వ్యవహారాలే నడిపే ద్వంద్వచర్యపై కార్యకర్తల్లో ఆగ్రహం**
**- నిజాయితీగా పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కనబెట్టి అటు%-ఇటు తిరిగేవారికే పెత్తనం ఇచ్చే అధికారుల తీరు తీవ్ర విమర్శలపాలై**
**- "ఓటేసిన వారిని కాదు అటు ఇటు తిరిగేవారినే ఆశీర్వదిస్తున్నారా?" అని ఓటర్లలో ప్రశ్నలు వెదజల్లుతున్న పరిస్థితి**




**తొలి అక్షరం ఇనుగుర్తి నవంబర్ 23** నెల్లికుదురు%-%ఇనుగుర్తి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో మరోసారి చర్చనీయాంశం తీవ్రతరం అయింది. మహబూబాబాద్ జిల్లాలో కీలక పదవి చేపట్టి అధికారంగా మాట్లాడే ఒక బడా నాయకుడు%ౌ% రెండు పడవల్లో కాలేసినట్టు వ్యవహరిస్తున్నాడన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక మండలంలో ప్రత్యర్థి పార్టీ బిగ్ లీడర్లతో మరో మండలంలో మాత్రం కాంగ్రెస్ నేతగానే వ్యవహారాలు తీసుకెళ్తున్న ఈ ద్వంద్వ పాత్ర కార్యకర్తలకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది.టు%-%ఇటు తిరిగే వారిక్తి అధికారం, మర్యాద, ప్రముఖత%ౌ% కానీ నిజాయితీగా ఒకే వైపు నిలబడి పని చేసిన కార్యకర్తలను పార్టీలో పట్టించుకోకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీసింది.స్థానిక ఎన్నికల్లో కూడా ఇదే గందరగోళం. "మన ఓటు వేసినందుకు ప్రయోజనం ఏముంది? అటూ ఇటూ తిరిగేవారినే లీడర్‌లుగా కూర్చోబెడతారు. అధికారులు కూడా వారే చెప్పిందే వేదంలా నమ్ముతున్నారు" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల ప్రవర్తనే కాకుండా పార్టీ నాయకత్వం కూడా ఈ సమస్యపై స్పందించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు పార్టీల మధ్య రాకపోకలు సాగిస్తున్న ఈ నాయకుడి ప్రవర్తనతో పార్టీ బలహీనపడుతుందన్న ఆందోళనలో స్పష్టంగా కనిపిస్తోంది."అధిష్టానం ఇప్పుడైనా జోక్యం చేసుకుని క్రమశిక్షణలోకి తెచ్చుకపోతే ఈ వ్యవహారాలు పార్టీకి తీవ్ర నష్టం చేస్తాయి" అంటూ కార్యకర్తలు చెబుతున్నారు.

# వాటర్ ట్యాంక్ నిర్మించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఉపేంద్ర రవీందర్ రెడ్డి.



**తొలి అక్షరం/ రామన్నపేట నవంబర్ 23:**రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ప్రజల, రైతుల సౌకర్యార్థం పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి తన సొంత నిధులు 80 వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన వాటర్ ట్యాంకును ఆదివారం రైతులు, గ్రామ ప్రజలతో కలిసి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ప్రారంభించి, రైతులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ వాటర్ ట్యాంక్ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, బాటసారులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, నాయకులు కూనూరు ముత్తయ్య, బండ శ్రీనివాసరెడ్డి, అంబటి యాదిరెడ్డి, దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, పొలపాక క్రిష్ణ, కునూరు రమేష్, లింగస్వామి, అప్పం శ్రీరాములు, మాంద్ర కిష్టయ్య, సంగిశెట్టి సత్యనారాయణ, కట్ట నరసింహారెడ్డి, కూనూరు శివ రాంప్రసాద్, దేవేంద్రమ్మ, బెల్లంకొండ దుర్గమ్మ, మోటే కలమ్మ, రైతులు తదితరులున్నారు.

# హలో మాల చలో ఢిల్లీ సభ విజయవంతం చేయాలి




**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 23** హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ పిలుపునిచ్చారు.

ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షుడు అనపర్తి నాగేష్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ తో కలిసి మాట్లాడుతూ.రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద, ఎజెండాకు పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలనే లక్ష్యంతో భారత రాజ్యాంగంపై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారని, రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని,భారత పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 20 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పురస్ సమీక్షించాలని,ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో అద్దంకి సైన్యం యువసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గార ఉపేందర్, మాల మహానాడు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఎనమాల రాకేష్, తొర్రూరు పట్టణ అధ్యక్షులు గార అనిల్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బానాల సంజీవ, గంపల శంకర్, బూర్గుల దస్తగిరి, లోకేష్, చంద్రశేఖర్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, శ్రీకర్,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇడెం స్వరూప సేవా సంస్థ సేవలు అభినందనీయం

### మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 23 :**వెల్లంకి గ్రామంలో ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు గ్రామంలో సంస్థ అధ్యక్షులు ఇడెం రాధా శ్రీనివాస్ రెండు లక్షల రూపాయలతో సమకూర్చిన ప్యూరిఫైడ్ 20 లీటర్ల సామర్థ్యం కలిగిన డ్రింకింగ్ వాటర్ క్యాన్లను ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇడెం స్వరూప సేవా సంస్థ అధ్యక్షులు ఇడెం రాధా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు,గ్రామ పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పన్నీ వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, తలారి నరసింహ, గంజి రంగయ్య, సండ్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతుకు న్యాయం చేయాలి.



**తొలి అక్షరం:వలిగొండ, నవంబర్, 23.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామం నా పేరు బుర్ర సుశీల,తన భూమి తనకు ఇవ్వమంటే మహిళలని చూడకుండా తనను అభాసుపాలు చేస్తున్నారని మండల పరిధిలోని అర్రూరు గ్రామానికి చెందిన బుర్ర సుశీల ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామానికి చెందిన బుర్ర నరసింహ కు తన అవసరం నిమిత్తం భూమి అమ్మిన మాట వాస్తవమని, కానీ భయానగా లక్ష రూపాయలు ఇచ్చి మిగతా డబ్బులు ఇవ్వకపోవడంతో వారి భయాన గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో ఇచ్చి నా భయానగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇచ్చినాము దీనితో నాపై కక్ష కట్టి నా యొక్క భూమిని తన ఆధీనంలో తీసుకొని 15 సంవత్సరాల కాలం నుండి వ్యవసాయం చేయకుండా, భూమి పైకి వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆమె అన్నారు. గతంలో ఒకసారి భూమిపైకి వెళ్లగా తనపై దాడి చేశాడని దీనిపై వలిగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు, మహిళలని చూడకుండా తనను వేధింపులకు గురి చేయడం తగదని ఆమె అన్నారు. తన పిల్లలతో భూమిపైకి వెళతానని తన కుటుంబ సభ్యులకు ఏ హాని జరిగిన పూర్తి బాధ్యత బుర్ర నరసింహదే అని ఆమె అన్నారు. అధికారులు స్పందించి తనకు రక్షణ కల్పించి, తన భూమి తనకు ఇప్పించి న్యాయం చేయాలని ఆమె ఈ సందర్భంగా వేడుకున్నారు.

## జినుకల వారి పెండ్లి పిలుపుకు హాజరైన మాజీ ఎంపీపీ.



**తొలి అక్షరం:వలిగొండ, నవంబర్, 23.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామం జినుకల మహేష్, మౌనిక వివాహానికి హాజరైన మాజీ వలిగొండ ఎంపీపీ, చిట్టె డి,జనార్దన్ రెడ్డి, వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, తుమ్మల సంతోష్ కుమార్, జినుకల అశోక్, ఆవుల అంజయ్య, జినుకల రమేష్, చిలకమర్రి రామాచారి బ్రదర్స్, కందాడి పాండురంగారెడ్డి, నవీన్,రాజు, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్నదైద రవీందర్కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**తొలి అక్షరం/రామన్నపేట నంబర్ 23**నకిరేకల్ శివాలయం లో శివస్వాముల ఆహ్వానం మేరకు శివ స్వాములు ఇరుముడి నకిరేకల్ - శ్రీశైలం పాదయాత్ర పూజా కార్యక్రమంలో పాల్గొని శివస్వాముల పాదయాత్రకు తనవంతు సాయంగా 10, 116/- (పదివేయిల నూట పదహారు రూపాయలు) ఆర్థిక సహాయం చేసి శివస్వాముల ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# నిరుపేదలకు ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలి







### గుడిసెల్లో కాలమెల్లదీస్తున్న అత్యంత నిరుపేదలకు ఇందిరఇండ్లు మంజూరు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

### మునిపంపుల బోటిమీదగూడెంలో సిపిఎం ఇంటింటి సర్వే

**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 23:**గుడిసెల్లో కాలమెల్లాదీస్తున్న నిరుపేదలు అందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి ఇల్లు కట్టుకునే స్తోమత లేనివారికి ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మునిపంపుల గ్రామ పరిధిలో ఉన్న బోటిమీద గూడెం లో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి కుటుంబ సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని బోటిమీదగూడెంలో సంచార వెనుకబడిన వర్గాల ప్రజలు గత దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోక వెనుకబాటులో ఉంటూ గుడిసెలు వేసుకొని కాలమెల్లదీస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు పాక్షికంగా మంజూరు అయిన ఇంకా కొన్ని కుటుంబాలు గుడిసెల్లోనే కాలం వెళ్లదీస్తున్నాయని. వానకు వణుకుతూ చలికి తడుస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అత్యంత నిరుపేదలు కావడంతో ఇంటి నిర్మాణానికి ముందు చేతి నుండి ఖర్చు పెట్టుకునే ఆర్థిక స్తోమత కూడా లేక అప్పుల పాలు అవుతున్నారన్నారు. ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు రోడ్డు లేక వర్షా కాలంలో కనీసం నడవలేని పరిస్థితిలో ఉందని అనేక మార్లు విన్నవించినా ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు.దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నా శిలాఫలకం వేశారు తప్ప రోడ్డు మాత్రం వేయలేదని వెంటనే రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. మంచినీటి సౌకర్యం,డ్రైనేజీలు లేక వీధిలైట్లు సక్రమంగా వెలగక, చెరువు పరిసర ప్రాంతం కావడంతో ప్రతినిత్యం పాములతో ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వెంటనే బోటిమీదిగూడెంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేసి సమస్య పరిష్కారం చూపాలని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి నూతనంగా పెన్షన్లు రాక వృద్ధులు,వికలాంగులు, వితంతువులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం చదవచ్చుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యుడు త మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్,ఉంద్రాతి నరసింహ, బూడిద బిక్షం,గునుగుంట్ల సత్యనారాయణ,మేడి భాష్యయ్య, శీరీషాల యాదగిరి, మేడి ముకుంద,జోగుల సాయి కుమార్, పోగుల ఉపేందర్,ఉయ్యాల శ్రీనివాస్, కానుకుంట్ల ఉప్పలయ్య,బూడిద నర్సింహా,ఎండీ ఖలిమోద్దీన్,బూడిద ఆదిత్య, మేకల రవి, మేకల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 60 సైకిళ్లు: శోభన్‌బాబు ఫౌండేషన్ గొప్ప సంకల్పం.

### కేవలం 20 కోరికలు శోభన్‌బాబు హృదయంలో 60 మంది పిల్లల ఆశలు!

### కోతుల బెడద - 2 కి.మీ నడకతో బాధపడుతున్న విద్యార్థులకు శోభన్‌బాబు అండ

### సీసీ కెమెరాల నుంచి సైకిళ్ల వరకు మన మండలానికి శోభన్‌బాబు సేవల పరంపర



**తొలి అక్షరం ఇనుగుర్తి నవంబర్ 23** మన ప్రాంతానికి నిజమైన ఆశాదీపంగా నిలుస్తున్న శోభన్‌బాబు ఫౌండేషన్ అధినేత భుక్య శోభన్‌బాబు మరోసారి సేవామూర్తి అని నిరూపించుకున్నారు. సమస్య ఎక్కడ ఉందో వెతికి, దాన్ని పరిష్కరించడానికి ముందే నిలబడు వ్యక్తి ఆయన. 20 సీసీ కెమెరాలతో ఇప్పటికే మండలానికి రక్షణ కవచం అందించిన ఆయన, ఇప్పుడు పిల్లల విద్యాభ్యాసానికి జీవనాశం అయ్యే మహత్తర నిర్ణయం తీసుకున్నారు.
గ్రామంలో కోతుల బెడద వల్ల ప్రతిరోజూ 2 కిలోమీటర్లు నడిచి పాఠశాలకు వెళ్లాల్సి వస్తున్న 20 మంది చిన్నారుల వ్యథను శోభన్‌బాబు చూసినప్పుడు, ఆయన హృదయం కదిలింది. "సార్%ౌ% మా కోసం సైకిళ్లు ఇప్పించండి" అనే చిన్నారుల చిన్న కోరికను ఆయన గొప్ప సంకల్పంగా మార్చారు.కానీ ఆయన దాతృత్వం అక్కడే ఆగలేదు. కేవలం 20 మందికే కాదు "అర్హులైన విద్యార్థులందరూ అందుకోవాలి" అనే సంకల్పంతో మొత్తం 60 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేయాలని శోభన్‌బాబు ఫౌండేషన్ ప్రకటించింది.

# భవిష్యత్ తరాలకి చత్రపతి శివాజీ కీర్తి ని తెలియజేయాలి

### విగ్రహ భూమి పూజ కార్యక్రమం లో శాసనసభ్యులు బిఎల్ఆర్



**తొలి అక్షరం / మిర్యాలగూడ/ నవంబర్ 23** మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -%దీూ=% పాల్గొన్నారు.. ఈ సందర్భంగా శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కీర్తినీ భవిషత్తు తరాలకు తెలియజేసేలా వారి విగ్రహాన్ని ప్రతిష్టించడం అభినందనీయం అన్నారు.. సనాతన ధర్మం కోసం వారు చేసిన పోరాటం ప్రతిఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త గుడిపాటి నవీన్, మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నకిరేకంటి భాస్కర్ శ్రీ ధర్మశాస్త్ర పీఠం స్వాములు మాధవ రాజు, విజయ్, వెంకటేష్, ఉదయ్ ,సందీప్, నాగేశ్వరరావు, శ్రీను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అన్వర్ ట్రైనింగ్ లో మెరిసిన షాద్‌నగర్ చిల్డ్రన్ ఆర్టిస్టులు





### చిన్నారుల అద్భుత ప్రదర్శన....ఎవరిని నిరాశపరచదు

### షాద్ నగర్ కొరియోగ్రాఫర్ అన్వర్ స్పష్టం

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 23** షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన కొరియోగ్రాఫర్ అన్వర్ మరోసారి తన ప్రతిభను రుజువు చేసుకున్నారు.తన శిష్యులు అల్లరి నరేష్ నటించిన 'రైల్వే కాలనీ' చిత్రంలో చిల్డ్రన్ ఆర్టిస్టులుగా అద్భుతంగా నటించి అందరి దృష్టిని ఆకర్షించినట్లు అన్వర్ తెలిపారు. ప్రతి పాత్రలో పసితనపు నిజాయితీ, సహజత్వం స్పష్టంగా కనిపించిందని, వారి నటనను దర్శకులు, సిబ్బంది కూడా అభినందించినట్టు చెప్పారు.పిల్లలు ఇలా ఒక పెద్ద సినీ ప్రాజెక్ట్‌లో భాగమై, తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం చాలా గర్వకారణమని అన్వర్ పేర్కొన్నారు. నా శిష్యులు ఒక్కో అడుగు ముందుకు వేస్తూ ఎదుగుతున్న తీరు చూస్తే హృదయం ఆనందంతో నిండిపోతోంది. శ్రమ, క్రమశిక్షణ ఉంటే చిన్నారులు కూడా గొప్ప అవకాశాలను అందుకోగలరన్న ఉదాహరణ ఇదే అని అన్నారు.భవిష్యత్తులో పిల్లలకు మరిన్ని మంచి అవకాశాలు రాబోతున్నాయని, స్థానిక ప్రతిభను పెద్ద తెరపైకి తీసుకురావడమే తన లక్ష్యమని అన్వర్ ఈ సందర్భంగా వెల్లడించారు.పిల్లల తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రతిభ వెలుగొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిన్నారులు నటనతో అబ్బురపరుస్తున్నారని , భవిష్యత్తులో మరిన్ని సన్నివేశాలలో నటించి ప్రజలఆధారాభిమానాలను గెలుచుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.

# "బంగారం మెరుపుల నుంచి పాటల ప్రభంజనంగా మారిన ముతోజు రాజు!"

**తొలి అక్షరం ఇనుగుర్తి నవంబర్ 23**ఆభరణాలముందే రోజంతా చెమటోడ్చే స్వర్ణకారుడు ముతోజు రాజు%ౌ% తన గుండె మూలల్లో దాచుకున్న స్వరరాగాల కలను ఎవరూ ఊహించలేదు. బంగారం తీర్చిదిద్దే చేతులు%ౌ% ఒక రోజు జనాలను మంత్రముగ్ధులను చేసే గాత్రాన్ని కూడా తీర్చిదిద్దుతాయని ఎవరికీ అనుమానం లేదు.పెళ్లిళ్లలో, సాంస్కృతిక వేదికల్లో, చిన్న చిన్న వేడుకల్లో రాజు పాడిన పాటలు వినేవారి హృదయాల్లో ముద్ర వేసాయి. "ఇది సాధారణ ప్రతిభ కాదు" అని పలువురు అప్పుడే గుర్తించారు. చివరకు%ౌ% జీవితాన్ని మార్చే పెదవుల నిర్ణయం తీసుకున్నాడు రాజు. ఆభరణాల దుకాణానికి తాళం వేసి, తన అసలైన స్వప్నుయి గాన ప్రస్థానాన్నిఅడుగుపెట్టాడు.ఆ నిర్ణయం ఒక్కటే అతన్ని నేటి ఉన్నత స్థాయికి చేర్చింది. వరుసగా స్టేజ్ షోలు, ప్రత్యేక కార్యక్రమాలు, సంగీత వేడుకల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. హృదయాన్ని తాకే అతని గానం ప్రజలను ఆశ్చర్యపరుస్తూనే ఉంది. పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు,



ప్రజాప్రతినిధులు కూడా రాజు ప్రతిభ చూసి ప్రశంసలు గుప్పించారు.
అనేక అవార్డులు, మెరిసే ప్రశంసాపత్రాలు, స్టేజ్‌పై గర్జించే చప్పట్ల ముతోజు రాజును ప్రాంతీయ సంగీతంలో ఒక అద్భుత స్వరంగా నిలబెట్టాయి.ముతోజు రాజు మాట్లాడుతూ"నాకు తెలిసిన ఏకైక నిజమైన సంపద%ౌ% ప్రజలు ఇచ్చిన ప్రేమ. ఆభరణాల బంగారం చేతుల నుంచి పోయినా, స్వరాల బంగారం నా జీవితం అయ్యింది. ఈ దారిలో నన్ను నడిపించింది నా అభిమానులే" అని మనస్ఫూర్తిగా తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 23:రామన్నపేట మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన బత్తుల మల్లేశం కుమారుని వివాహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బత్తుల కృష్ణ చిల్లర కైలాసం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శంబాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేట మండలం గ్రామాల సర్పంచ్ రిజర్వేషన్లు ఏకంగా 18 శాతం తగ్గిన బీసీ రిజర్వేషన్లు

| | | |
|---|---|---|
| Ramannapeta | Bachuppala | SC (W) |
| Ramannapeta | Dubbaka | SC (M/W) |
| Ramannapeta | Nidhanpally | SC (W) |
| Ramannapeta | Shobhanadripur | SC (M/W) |
| Ramannapeta | Surepally/Suraram | SC (M/W) |
| Ramannapeta | Indrapalanagar (Thummalagudem) | BC (M/W) |
| Ramannapeta | Kakkireni | BC (W) |
| Ramannapeta | Laxmapur | BC (W) |
| Ramannapeta | Sarinenigudem | BC (M/W) |
| Ramannapeta | Yellanki | BC (W) |
| Ramannapeta | Munipampula | BC (M/W) |
| Ramannapeta | Kunkudupamula | BC (M/W) |
| Ramannapeta | Iskilla | UR (W) |
| Ramannapeta | Palli Wada | UR (M/W) |
| Ramannapeta | Neernemila | UR (M/W) |
| Ramannapeta | B.Thurkapally | UR (W) |
| Ramannapeta | Bogaram | UR (M/W) |
| Ramannapeta | Ennaram | UR (W) |
| Ramannapeta | Janampally | UR (W) |
| Ramannapeta | Kommaigudem | UR (M/W) |
| Ramannapeta | Kothagudem | UR (W) |
| Ramannapeta | Ramannapet | UR (M/W) |
| Ramannapeta | Siripuram | UR (W) |
| Ramannapeta | Uttatoor | UR (M/W) |

తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 23:రామన్నపేట మండల వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్స్ ఖరారు అయినాయి. ఇందులో ఐదు గ్రామాలు ఎస్సీ కి కేటాయించగాఏడు గ్రామాలు బీసీకి కేటాయించినారు11 గ్రామాలు జనరల్ కేటగిరీ కింద కేటాయించారు. బీసీ పేరున ఉద్యమాలు చేసే నాయకులు 42 శాతానికి ఒక్క శాతం తగ్గిన ఊరుకునేది లేదు అని బీసీ నాయకులు డైలాగులు కొట్టారు కానీ 18 శాతం రిజర్వేషన్స్ తగ్గిస్తూ జీవో రావడం కొసమెరుపు

## రాజుల కొత్త పెల్లిలో స్వర్ణకార కుటుంబ గృహప్రవేశం, సత్యనారాయణ వ్రతంతో ధార్మిక వైభవం

### పండరినాథ్-రాంప్రసాద్ కుటుంబం గృహప్రవేశం ధార్మిక వైభవంతో సత్యనారాయణ స్వామి వ్రతంతో పండుగలా మారిన గ్రామం





తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 23నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామంలో శనివారం రోజు కీర్తిశేషులు చిలుముల వెంకటాచారి కుమారులు, కీర్తిశేషులు రత్నం పండరి నాథ్ రాంప్రసాద్ కుటుంబం తమ నూతన గృహప్రవేశాన్ని ధార్మిక వైభవంతో నిర్వహించారు. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, బంధుమిత్రుల సందడితో కార్యక్రమం సందడియమైంది.
కీర్తిశేషులు వెంకటాచారి ప్రజాసేవా పథం, ఆయన బంగారం పనిలో అచంచలమైన నైపుణ్యం, గ్రామం పట్ల చూపిన మమకారం ఈ వేడుకలో మరోసారి ప్రతిధ్వనించింది. ఆయన వ్యక్తిత్వం, విలువలు, గ్రామంతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని పలువురు ప్రత్యేకంగా ప్రస్తావించారు.
ఈ గృహప్రవేశ వేడుకలో నగేష్, నరేష్, సోమేశ్, సాయి, కార్తీక్, అద్వేష్, ఆడపడుచులు, మహిళలు కూడా భారీ సంఖ్యలో హాజరయ్యారు.తదుపరి నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం పవిత్ర మంత్రోచ్ఛరణల మధ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిసింది. గ్రామం మొత్తం ఆనందంతో నిండిపోయేలా ఈ గృహప్రవేశం ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించింది.

## నల్ల గుంటలో ప్రమాదవశాత్తు దగ్ధమైన ఇల్లు



తొలి అక్షరం ములుగు నవంబర్ 23 :ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భాగ్యమ్మ ఇంట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దాచుకున్న రూ.2,70,000 నగదుతో పాటు, మనవడి పెళ్లి కోసం దాచిన నాలుగు తులాల బంగారం మంటల్లో దగ్ధమైంది. చిట్యాల మండలంలో ఈరోజే మనవడి పెళ్లి జరగడం గమనార్హం.

# జిల్లా వ్యాప్తంగా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలి ..

### నల్గొండ జిల్లా కార్యదర్శి ఊరి బండి శ్రీనివాస్ యాదవ్.



తొలి అక్షరం/మాడుగుల పల్లి/నవంబర్ 23 మాడుగులపల్లి మండల కేంద్రంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అధ్యక్షుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల నల్లగొండ జిల్లా కార్యదర్శి శ్రీ ఊరి బండి శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో తక్షణమే గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు ఎన్నికలు జరిపి జిల్లావ్యాప్తంగా జిల్లా యూనియన్ ఏర్పాటు చేసి గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వము గొర్రెల పెంపకం దారులకు రెండు లక్షల రూపాయల ఇస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి కూడా ఇంతవరకు గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు నిధులు మంజూరు చేయకపోవడం పట్ల గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అధ్యక్షులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం గొర్రెల పెంపకం దారులకు నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఊరి బండి సైదులు యాదవ్ అల్లి వెంకన్న యాదవ్ ఆవుల జానయ్య యాదవ్ బందెల తిరుపతయ్య యాదవ్ కుంటి గొర్ల కోటేష్ యాదవ్ రేఖ సోమేశ్వర యాదవ్ మధు పన్నాల నరేష్ యాదవ్ ఊరి బండి గంగరాజు యాదవ్ జక్కల సైదులు యాదవ్ వెంకన్న నాగయ్య యాదవ్ భారీ కొండయ్య యాదవ్ మండల దుర్గయ్య ఊరు బండి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి అడుగు జాడల్లో అందరూ నడవాలి...





### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ లో సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో హాజరు

తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 23ప్రపంచానికే సత్యసాయి బాబా ఆదర్శమని ఆయన అడుగు జాడల్లో అందరూ నడిస్తే సమాజంలో శాంతి నెలకొంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సత్యసాయి సేవాసమితికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, సరాపు జగదీశ్వర్ లు శాలువాతో సత్కరించి స్వామి చిత్రపటాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని 186 దేశాల్లో స్వామి భక్తులు ఉండడం గొప్ప విషయమన్నారు. ఉచిత విద్య, ఉచిత చదువు అందించడం స్వామికే సాధ్యమైందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబర్, విశ్వం, బస్వం, బాలరాజగౌడ్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది





### ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ఇన్ముల్ నార్వలో విజయ్ చంద్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం

తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 23 ప్రజల ఆరోగ్యం బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు గ్రామీణ ప్రాంతంలో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నార్వ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ్ చంద్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన పారదర్శకమైన వైద్య అందించాలని యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు ఎల్.గోపాల్ నాయక్,శ్యామ్ రెడ్డి, శివ చారి,పెంటోన్నోల్ల గణేష్,సతీష్ గుప్త,డీలర్ కుమార్,రమేష్ యాదవ్, బాలరాజ్, మల్లేష్, రవి ముదిరాజ్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి





### హనుమాన్ కృపాకటాక్షాలతో అయోధ్యపురం విలసిల్లాలి హనుమాన్ దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 23 కొందుర్గు మండలం అయోధ్య పూర్ తాండ గ్రామంలో హనుమాన్ దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని, దైవారాధన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, భగవంతుని పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉన్నట్లయితే ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అన్నారు. హనుమాన్ కృపాకటాక్షాలు అయోధ్య పూర్ గ్రామ వాసులపై మెండుగా ఉండాలని, పిల్లలు ఉన్నత విద్యావంతులై ఉద్యోగాలలో స్థిరపడి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు భోయశంకర్, బీజేవైఎం నాయకులు బోయ అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్ యాదవ్, మంగలి యాదయ్య, బోయ శేఖర్ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అయ్యో పాపం నిరుపేదకు కష్టం
### చెక్కలోని గూడలో అగ్నిప్రమాదం
### షార్ట్ సర్క్యూట్ తో బోయ ఆంజనేయులు ఇల్లు దగ్ధం
### 4 లక్షల మేర ఆస్తి నష్టం వాటిలిందని స్పష్టం



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 23**కొందుర్గు మండల పరిధిలోని చెక్కలోని గూడ గ్రామంలో నిరుపేద ఇంట్లో అగ్ని ప్రమాదం.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... బోయ అంజయ్య ఇంటిలో అదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో భారీ షార్ట్ సర్క్యూట్ లో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లంతా వేగంగా వ్యాపించాయి.అగ్నిప్రమాదం జరిగే సమయంలో ఆ కుటుంబ సభ్యులంతా పనిమీద బయటకు వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఇంట్లో ఉన్న నిత్యవసర సామాగ్రి, దుస్తులు, నిత్యవసర సరుకులు, గృహోపకరణాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అదనంగా ఇంట్లో ఉన్న రూ.1 లక్ష నగదు, మూడు మాసాలు బంగారం, సుమారు 20 తులాల వెండి ఆభరణాలు, విలువైన దస్త్రాలు మొత్తం కలిపి 4 లక్షల కంటే ఎక్కువ విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబీకులు తెలిపారు.ఆంజనేయుల కుటుంబం కన్నీటి పర్యంతం అయ్యారు.రోజువారీ కూలిపనులకోసం వెళ్లాం.ఇంట్లో ఎవరూ లేకపోవడం వల్ల ప్రాణాలు తప్పాయి. కానీ ఇప్పుడు జీవనం మొత్తం రోడ్డుపాలైంది. ఎక్కడికి వెళ్లాలి? ఏం చేయాలి? అంటూ కుటుంబ సభ్యులు వేదన వ్యక్తం చేశారు.అగ్నిప్రమాదంతో నిమిషాల వ్యవధిలోనే సంవత్సరాలుగా సంపాదించిన ఆస్తి అంతా కుప్ప కూలిపోయిందని వాపోయారు. ప్రభుత్వ పారంగా సహాయ సహకారాలు అందించాలని, అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రముఖులు ఆదరణ అత్యవసరమని వారు వేడుకుంటున్నారు. బాధిత కుటుంబాన్ని సంప్రదించి సహాయం అందించాలనుకునేవారు బోయ అంజయ్య కుమారుడు శివ 7386054819 ను సంప్రదించాలని వారు కోరుతున్నారు.

## టీచర్స్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ ఎన్నికలు

### రమేష్ - సతీష్ కుమార్ ఏకగ్రీవం
### ఉపాధ్యాయ హక్కుల సాధన కోసమే తమ ఎజెండా



**తొలి అక్షరం/నాగర్ కర్నూల్, నవంబర్ 22** నాగర్ కర్నూల్ జిల్లా టీచర్స్ ఫెడరేషన్ కొత్త కార్యవర్గ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించారు. జిల్లాకు నూతన అధ్యక్షుడిగా శ్రీ రమేష్ , ప్రధాన కార్యదర్శిగా మునగాల సతీష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల ప్రక్రియను ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కావలి అశోక్ కుమార్ పర్యవేక్షించారు. ఎన్నికైన అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల పరిశీలకులుగా రంగారెడ్డ జిల్లా జనరల్ సెక్రటరీ జామ కుశాల్, రవీందర్ రెడ్డి పనిచేశారు.పాఠశాల అభివృద్ధి%-%ఉపాధ్యాయ సంక్షేమం ముఖ్య ప్రాధాన్యం. అశోక్ కుమార్ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ,,,పేద పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీచర్స్ ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుంది. అవసరమైతే పోరాటాలకైనా వెనకాడం లేదని స్పష్టం చేశారు.మౌలిక వసతుల కోసం ప్రభుత్వం చురుకుగా ఉండాలి.కొత్త అధ్యక్షుడు రమేష్ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక వసతుల లోటు తొలగించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. విద్యా నాణ్యత పెరగాలంటే పాఠశాలల సమస్యలపై ప్రత్యేక దృష్టి అవసరమని పేర్కొన్నారు.ఉద్యోగుల సమస్యల్లో రాజీ లేదు.ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ప్రధాన కార్యదర్శి మునగాల సతీష్ కుమార్ మాట్లాడుతూ,,,మాజీ ఎమ్మెల్సీ మార్పు బాలకృష్ణ గారి భావజాలంతో మా ఫెడరేషన్ ముందుకు సాగుతుంది.ఉద్యోగుల సమస్యల్లో రాజీ అన్న పదం ఉండదు. ప్రభుత్వంతో సహకారం కొనసాగిస్తూ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు.పెండింగ్‌లో ఉన్న డి.ఎ.లను వెంటనే విడుదల చేయాలి,పిఆర్సి నివేదికను ఆమోదించి అమలు చేయాలి,ఎన్నికల హామీ మేరకు %+ూ% 317 పై సమగ్ర పునర్విమర్శ అవసరం,టెట్ మినహాయింపు అంశంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం టెట్ అంశంపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.నాగర్ కర్నూల్, తాడూర్, అచ్చంపేట, వంగూరు, చారకొండ, ఊరుకొండ పేట, వెల్దండ, కల్వకుర్తి మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల కౌన్సిల్ సభ్యులు కూడా పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొండారెడ్డి పోచయ్య, షీలా, రాఘవేందర్, మహేందర్, రాంజీ, రాజేందర్, రవి, లావణ్య, రాజు, ఎండీ సలీం, ఇఫ్ఫానా భాను, జరీనా, అమీనా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గు న్యూ మంక్స్ కుంపు విద్యార్థులు నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో ప్రతిభ




**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 23**షాద్ నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు మండలం లోనీ శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సి హాల్లో జరిగిన ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియషిప్ 2025 టోర్నమెంట్ కొందుర్గు న్యూ మంక్స్ కుంపు పాల్గొన్నారు. టోర్నమెంట్లో కటాస్ విభాగంలో బి చైత్ర తేజ ఫస్ట్ ప్లేస్, జి యశ్వంత్ సెకండ్ ప్లేస్ బి హర్షిత్ థర్డ్ ప్లేస్ సాధించారు. గెలుపొందిన కుంపు విద్యార్థులను రంగారెడ్డి జిల్లా న్యూ మంక్స్ కుంపు ప్రెసిడెంట్ రాజేష్ పటేల్ మరియు చీఫ్ ఇన్స్ట్రక్టర్ రమేష్ మాస్టర్ విద్యార్థులను అభినందించారు.

# వైద్యం పేరిట దోపిడీ వద్దు

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
### అవసరం లేని వైద్య పరీక్షలు సమంజసం కాదు
### వైద్యం ముసుగులో దోపిడీని అరికట్టాలి
### షాద్ నగర్ లో "అబాబిల్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం
### పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం భగవంతుడికి సేవ చేయడమే
### బీపీ, షుగర్ పరీక్షలను స్వయంగా చేయించుకున్న ఎమ్మెల్యే
### అబాబిల్ ఫౌండేషన్ వైద్య సేవలను ప్రశంసించిన ఎమ్మెల్యే శంకర్








**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 23** పేద ప్రజలకు వైద్యం అందించే పేరు మీద దోపిడీ చేయడం తగదని చాలామంది అవసరం లేని వైద్య పరీక్షలు చేస్తూ వైద్యం ముసుగులో పేద ప్రజలను ఆర్థికంగా పట్టిపీడిస్తున్నారని ఈ నేపథ్యంలో పేద ప్రజలను వైద్య పరంగా ఆదుకునేందుకు "అబాబిల్ ఫౌండేషన్" ముందుకు రావడం గొప్ప విషయమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని నెహ్రూ కాలనీలో గల శివ ఫంక్షన్ హాల్లో "అబాబిల్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో స్థానిక ఫౌండేషన్ నిర్వాహకులు మొహమ్మద్ హఫీజ్ అన్వర్, సయ్యద్ ఇర్ఫాన్, మొహమ్మద్ సాధక్, మహమ్మద్ నవాజ్ క్రిస్టియన్, ఖాలెత్ ఖాన్, అజహర్ నేత్రుత్వంలో ఉచిత వైద్య ఆరోగ్య మెగా హెల్త్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మైనార్టీ నేత జమృత్ ఖాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. వైద్య శిబిరంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా బిపి షుగర్ పరీక్షలను ఉచితంగా చేయించుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించి పేద ప్రజలకు వైద్య పరీక్షల అనంతరం వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు.

**అనవసరమైన వైద్య పరీక్షలు వద్దు**

అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే షాద్ నగర్ లో చాలాచోట్ల అవసరం లేని వైద్య పరీక్షలు నిర్వహించి ఆర్థికంగా వారిని పట్టిపీడిస్తున్నారని ఎమ్మెల్యే శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న మోకాలు నొప్పి అని వెళ్లినా కూడా అవసరం లేని పరీక్షలు అన్నీ రాసి వారిని పంపిస్తున్నారని తద్వారా 10 నుండి 15 వేల వరకు వృధాగా వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని దీనివల్ల ఎంతో మంది నిరుపేదలు దోపిడీకి గురవుతున్నారని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వైద్య విధానం మారాలని పేద ప్రజలకు అవసరమైన వైద్యమే లభించాలని ఆయన ఆశించారు.

మానవసేవే మాధవసేవ అన్న విషయాన్ని వైద్యులు గుర్తురెగాలని మానవుని సేవల పరంగా సేవిస్తే ఎంతో పుణ్యం వస్తుందని అనవసరంగా వారిలో అనారోగ్యం పేరిట ఆందోళన రేకెత్తించి డబ్బు చేసుకోవడం సబబు కాదని ఎమ్మెల్యే సూచించారు. రోగాలు వచ్చాక బాధపడే కంటే అవి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. సమాజంలో వైద్యం అంటే ఎంతో ఖరీదైనదిగా మారిపోతుందని ఇలాంటి పరిస్థితుల్లో అబాబిల్ ఫౌండేషన్ నిర్వాహకులు ముందుకు వచ్చి ఆర్థికంగా పేద ప్రజలకు చేయూతను అందించే విధంగా ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం విశేషం అన్నారు.

**ఇలాంటి శిబిరాలకు నా వంతు సహకారం అందిస్తా**

పేద ప్రజలకు ఎలాంటి స్వార్థం లేకుండా నయా పైసా ఆశించకుండా ఉచితంగా వైద్యం అందించడం లాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని అదేవిధంగా నా వంతు సహకారం కూడా అవసరమైతే ఆర్థికంగా అందిస్తానని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. అవాబిల్ ఫౌండేషన్ నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా షాద్ నగర్ ప్రాంతంలోఅబాబిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని తనవంతు ఆర్థిక సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే శంకర్ ను సన్మానించిన అబాబిల్ ఫౌండేషన్..**

ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అబాబిల్ ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అబాబిల్ ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్ లో అనేక ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వివిధ విభాగాలకు సంబంధించిన వైద్యులు తమను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేను వారు అభినందిస్తూ వారిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే శంకర్ సూచనలను తూచా తప్పకుండా పాటిస్తామని భవిష్యత్తులో మరిన్ని ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను పేద ప్రజలకు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, స్థానిక మాజీ కౌన్సిలర్ ఎండి సర్వర్ పాషా, అగ్గనూరు బస్వం, మైనార్టీ నేతలు జమృత్ ఖాన్, అసద్ భాయ్, మహమ్మద్ ఇబ్రహీం, కాంగ్రెస్ సీనియర్ నేతలు చెన్నయ్య, కృష్ణారెడ్డి, మనీష్ బబ్లూ, శర్ఫోద్దిను, అక్బర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



### మహిళ సంఘాలకు 26 కోట్లు వడ్డీ లేని రుణాలు
### మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్, దుకాణాలకు అనుమతి.
### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.






**తొలి అక్షరం ములుగు నవంబర్ 23** మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని , 26 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని , మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా మహిళా సంఘాలకు ఫుడ్ కోర్ట్ , ఇతర దుకాణాలకు వ్యాపారాలకు ప్రత్యేక అనుమతి ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారుఆదివారం మల్లంపల్లి మండల కేంద్రం లో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 210 సంఘాలకు 26 కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందజేశారు..ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటినుంచి తెలంగాణ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని ఈ రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మల్లంపల్లి మండల కేంద్రం నుంచి యువత ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతిభ కనబరిచారని, టైర్ల పంచర్ షాప్ తో జీవనం కొనసాగిచ్చే వ్యక్తి కూతురు గ్రూప్ వన్ నోటిఫికేషన్ ద్వారా డీఎస్పీ ఉద్యోగం సాధించిందని మరి కొంతమంది యువత పోలీస్ టీచర్ ఉద్యోగాలకు కూడా ఎంపికయ్యారని వారందరిని అభినందిస్తూ వారి స్ఫూర్తితోనే యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహిళలు కూడా వ్యాపార రంగాలలో మగవారికి దీటుగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు.మేడారం జాతర సమయంలో వేలాది మంది భక్తులు జాతరకు వస్తు ఉంటారని ఈ సందర్భంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్స్ , దుకాణాలు , వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతి ఈ అవకాశాన్ని మహిళలు సద్విని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**బీసీలతో చేసిన వాగ్దానాలు ఎక్కడ?**

**కాంగ్రెస్ పాలనపై పెరుగుతున్న ప్రశ్నలు!**

**-రిజర్వేషన్లు, నిధులు, సంక్షేమ పథకాలన్నీ మాటల్లోనే**

**-బీసీ వర్గాల నమ్మకాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ పరిపాలనపై తీవ్ర విమర్శలు**



**తొలి అక్షరం ఇనుగుర్తి నవంబర్ 23** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలన్నీ అమలు దిశగా కదలకపోవడంతో విస్తృతంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "అధికారంలో ఆరు నెలల్లో కుల గణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లు పెంచుతాం" అని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, ఆ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. ప్రస్తుత 23% బీసీ రిజర్వేషన్లను 42%కి పెంచుతామని గట్టిగా చెప్పిన ప్రభుత్వం, ఇప్పటికీ ఆ వాగ్దానాన్ని అమలు చేయలేదు.

బీసీ సంక్షేమం పేరుతో ఏటా ₹20,000 కోట్లు, ఐదేళ్లలో లక్ష కోట్ల అభివృద్ధి నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్, బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత ఇవ్వడం కూడా చేయకపోవడం తీవ్ర అసంతృప్తికి దారి తీసింది.

ఈ నేపథ్యంలో టి.ఆర్.పి నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ, "బీసీల కోసం ఇచ్చిన ప్రతి హామీ కూడా ఇప్పటికీ అమలు కాకపోవడం చాలా విచారం. రిజర్వేషన్ల నుంచి సంక్షేమ పథకాల వరకుమాటలు ఎక్కువ, పనులు మాత్రం లేవు. బీసీలను పూర్తిగా మోసం చేసే విధానాన్ని కాంగ్రెస్ అవలంబించింది" అని తీవ్రంగా విమర్శించారు.

గొల్లకురుమలకు రెండో దశ గొర్రెల పంపిణీ 100 రోజుల్లో చేస్తామని ఇచ్చిన హామీ కూడా అమల్లోకి రాకపోవడం పశుసంవర్ధక వర్గాలను తీవ్రంగా నిరాశపర్చింది. చేనేత కార్మికులకు పవర్ లూమ్స్‌పై 90% సబ్సిడీ, సిరిసిల్ల%–%నారాయణపేట%–%భువనగిరి మెగా క్లస్టర్లు వంటి హామీలూ కాగితాలపైనే ఉన్నాయి.

మున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన మాట కూడా నిలబడలేదు. అదే విధంగా బీసీ యువతకు వడ్డీలేని ₹10 లక్షల రుణాలు, పూచీకత్తు రహిత విద్య%–%వ్యాపార సహాయం, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కీలక హామీలు కూడా అమలులోకి రాకపోయాయి. ప్రతి మండలంలో బీసీ గురుకులాలు, డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యే సూచనలు కూడా కనిపించడం లేదు.కాంగ్రెస్ పరిపాలన బీసీల నమ్మకాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీసీ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయని అనిల్ కుమార్ తెలిపారు.

| S.No. | District | Mandal | Gram Panchayat | Old Reservation | New Reservation 23.11.2025 | Final Reservation 23.11.2025 |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 23 | Nalgonda | Madugulapally | Gopalapuram | BC (W) | UR | UR(M/W) |
| 24 | Nalgonda | Madugulapally | Kannekal | BC (W) | UR | UR(M/W) |
| 25 | Nalgonda | Madugulapally | Kothagudem | BC (M/W) | UR | UR(W) |
| 26 | Nalgonda | Madugulapally | Narayanpur | BC (W) | UR | UR(M/W) |
| 27 | Nalgonda | Madugulapally | Poosalapahad | BC (W) | UR | UR(M/W) |
| 28 | Nalgonda | Madugulapally | Poreddy Gudem | UR (M/W) | UR | UR(W) |

Proportionate Population of Non schedule area GPs - SARPANCH MADUGULAPALLY

| S.No. | District | Mandal | Gram Panchayat | Old Reservation | New Reservation 23.11.2025 | Final Reservation 23.11.2025 |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | Nalgonda | Madugulapally | Bommakal | UR (M/W) | BC | BC(W) |
| 2 | Nalgonda | Madugulapally | Dharmapuram | UR (W) | BC | BC(M/W) |
| 3 | Nalgonda | Madugulapally | Gandravani Gudem | UR (M/W) | BC | BC(W) |
| 4 | Nalgonda | Madugulapally | Garekuntapalem | UR (W) | BC | BC(M/W) |
| 5 | Nalgonda | Madugulapally | Madgulapally | UR (W) | BC | BC(M/W) |
| 6 | Nalgonda | Madugulapally | Pamula Pahad | UR (W) | BC | BC(M/W) |
| 7 | Nalgonda | Madugulapally | Thopucharla | UR (M/W) | BC | BC(W) |
| 8 | Nalgonda | Madugulapally | Bheemana Pally | ST (W) | SC | SC(M/W) |
| 9 | Nalgonda | Madugulapally | Gurrappa Gudem | UR (M/W) | SC | SC(M/W) |
| 10 | Nalgonda | Madugulapally | Kalvala Palem | BC (M/W) | SC | SC(W) |
| 11 | Nalgonda | Madugulapally | Kukkadam | UR (M/W) | SC | SC(W) |
| 12 | Nalgonda | Madugulapally | Abangapur | SC (W) | ST | ST(M/W) |
| 13 | Nalgonda | Madugulapally | Gajalapur | SC (W) | ST | ST(M/W) |
| 14 | Nalgonda | Madugulapally | Indugula | SC (M/W) | ST | ST(W) |
| 15 | Nalgonda | Madugulapally | Cheruvupally | UR (W) | UR | UR(M/W) |
| 16 | Nalgonda | Madugulapally | Iskabai.Gudem | UR (W) | UR | UR(W) |
| 17 | Nalgonda | Madugulapally | Keshavapuram | UR (M/W) | UR | UR(W) |
| 18 | Nalgonda | Madugulapally | Machanapally | UR (W) | UR | UR(M/W) |
| 19 | Nalgonda | Madugulapally | Seethya Thanda | ST (M/W) | UR | UR(W) |
| 20 | Nalgonda | Madugulapally | Agamothkur | BC (M/W) | UR | UR(W) |
| 21 | Nalgonda | Madugulapally | Chirumarthy | BC (M/W) | UR | UR(W) |
| 22 | Nalgonda | Madugulapally | Dacharam | BC (W) | UR | UR(M/W) |

Scanned with CamScanner

**మాడుగులపల్లి మండలం గ్రామాల సర్పంచ్ రిజర్వేషన్లు**

**తొలి అక్షరం/మాడుగులపల్లి/నవంబర్ 23:**

## బహ్రెయిన్-హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు... ముంబైకి దారి మళ్లింపు

బహ్రెయిన్–హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో తీవ్ర కలకలం రేగింది. బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న గల్ఫ్ ఎయిర్ విమానాన్ని అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ముంబైకి మళ్లించారు. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. %+ఫీ%274 విమానంలో 154 మంది ప్రయాణికులు ఉన్నారు.విమానాశ్రయ వర్గాల సమాచారం ప్రకారం, ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ ఐడీకి ఒక ఈ–మెయిల్ వచ్చింది. విమానంలో బాంబు పెట్టినట్లు అందులో పేర్కొన్నారు. దీంతో, శనివారం రాత్రి 10:20 గంటలకు బహ్రెయిన్‌లో బయలుదేరి, ఆదివారం ఉదయం 4:55 గంటలకు హైదరాబాద్‌లో ల్యాండ్ కావాల్సిన విమానాన్ని ముంబైకి మళ్లించారు. అక్కడ విస్తృత తనిఖీల అనంతరం, విమానం ముంబై నుంచి బయలుదేరి ఉదయం 11:31 గంటలకు హైదరాబాద్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది.ఈ ఘటనపై గల్ఫ్ ఎయిర్ సంస్థ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. భద్రతా కారణాల దృష్ట్యా విమానాన్ని ముంబైకి మళ్లించినట్లు తెలిపింది. సంబంధిత అధికారులు అవసరమైన భద్రతా నిబంధనలను పూర్తి చేసిన తర్వాత, విమానం సురక్షితంగా హైదరాబాద్‌కు చేరుకుందని వివరించింది.హైదరాబాద్ విమానాశ్రయాలకు ఇలాంటి బాంబు బెదిరింపులు రావడం ఇటీవల కాలంలో ఇది మూడోసారి. గత జూన్ నెలలో ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి వస్తున్న లుఫ్తాన్సా విమానానికి కూడా ఇలాగే బాంబు బెదిరింపు రావడంతో దానిని వెనక్కి పంపించారు. అదే నెలలో బేగంపేట విమానాశ్రయానికి కూడా బెదిరింపు రాగా, అది నకిలీదని తేలింది.

# ఎర్ర రాజశేఖర్ కుల దురహంకార హత్యలో పోలీసుల పాత్ర పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి

**ఎల్లంపల్లిలో ఎర్ర రాజశేఖర్ ఆత్మగౌరవ సభలో**

**సామాజిక ప్రజాసంఘాల నాయకులు**

**మొగిలిగిద్ద నుండి ఎల్లంపల్లి వరకు పాదయాత్ర**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 23** దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ కుల దురహంకార హత్యలో పోలీసుల పాత్ర పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర దర్యాప్తు జరిపించాలని కులోన్మాద క్రూర హంతకులను కఠినంగా శిక్షించాలని కేవీపీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాదిగ ఐక్యవేదిక కన్వీనర్ దొడ్డి శ్రీనివాస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నర్సింహ డి ఎస్ పి రాష్ట్ర నాయకులు బిక్షపతి లు డిమాండ్ చేశారు.సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం షాద్నగర్ మొగిలిగిద్ద నుండి ఎల్లంపల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం మృతుడి కుటుంబం ఎర్ర రాజశేఖర్ ఇంటి వద్ద ఆత్మగౌరవ సభ నిర్వహించారు ప్రముఖ అడ్వకేట్ సంగమేశ్వర్ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కుల దురహంకార హత్యలను అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని, ఎర్ర రాజశేఖర్ హత్యలో పోలీసుల పాత్ర పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు కుల దురహంకార హత్యలలో పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని పౌర సమాజం కులాంతర వివాహాలను నేరంగా భావించకూడదని చెప్పారు .రాజశేఖర్ కఠినంగా శిక్షించడానికి మరో కుల దురహంకార హత్య జరగకుండా చట్టం చేయాలని డిమాండ్ చేశారు నిందితుడు కాగు ల వెంకటేష్ ఆస్తులను జప్తు చేసి బాధిత రాజశేఖర్ కుటుంబానికి ఇవ్వాలన్నారు కేవీపీఎస్ రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపట్టిందని చెప్పారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడుతూ నిలువ నీడలేని రాజశేఖర్ కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు రాజశేఖర్ భార్య వాణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఐదెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు మాదిగ ఐక్యవేదిక కన్వీనర్ దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూరాజశేఖర్ కుల దురహంకారహత్యపై న్యాయపోరాటం కొనసాగిస్తామని పోలీసుల పాత్రపై విచారణ జరిపించాలని రాజశేఖర్ కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరగకపోతే షాద్నగర్ బందుకు వెనకడుగు వేయబోమని చెప్పారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాట్లాడుతూ రాజశేఖర్ కుటుంబానికి న్యాయం జరగాలని వారి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని చెప్పారు నవంబర్ 24న పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు బిక్షపతి మాట్లాడుతూ కుల దురహంకార హత్యలలో అగ్రకుల దురహంకారం పోలీసుల పాత్ర ఎక్కువ ఉంటుందని కులాంతర వివాహాలకు ప్రత్యేక రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారువివిధ సామాజిక ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూవేల ఏండ్ల కులోన్మాద క్రూరత్వం నరనరాన ఇంకి విద్వేషం విషం చిమ్ముతుందన్నారు చాలా మంది మతోన్మద శక్తులు మా మతం ప్రమాదంలో ఉందని ప్రచారం చేస్తున్నారు. కానీ దేశంలో అట్టడుగు వర్గాల పేదలు దళితులు అత్యంత ప్రమాదంలో ఉన్నారని చెప్పారు ముస్లింలు క్రైస్తవుల వల్ల దళితులపై దాడులు జరుగడం లేదని కేవలం హిందూమతంలో ఉన్న దళితులపై హిందూమతంలో ఉన్న అగ్రకులోన్మాదులు దాడులు దౌర్జన్యాలు హత్యలు గ్యాంగ్ రేప్ లు పాల్పడుతున్నట్లు చెప్పారు తెలంగాణలో కుల దురహంకార హత్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయనీ, 11ఏళ్ల కాలంలో 142 కు చేరుకున్నాయని అయినా ప్రభుత్వానికి ఉలుకుపలుకులేదన్నారు.

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రెండు కులోన్మాధ క్రూర హత్యలు జరిగాయి. అమానవీయ పద్ధతుల్లో మానవ మృగాల ప్రవర్తించి దళిత యువకుడు గిరిజన యువతిని బలితీసుకున్నాయని చెప్పారు. దళితయువకుడు ఎర్ర రాజశేఖర్ తనతమ్ముడి ప్రేమవివాహానికి సహకరించాడనే నెపంతో కులదురహంకార హత్యకు గురయ్యాడనీ చెప్పారు కిడ్నాప్ తర్వాత నాలుగు రోజులు గడిచినప్పటికీ పోలీసులు దుండగులను పట్టుకోలేకపోయారని చెప్పారురాజశేఖర్ హత్యకు ప్రధానంగాబాధిత రాజశేఖర్ కుటుంబాన్నే పోలీసులు వేధించారనీ హత్య జరుగుతుందని తెలిసీ పోలీసులు విచారణలో జాప్యంచేశారనీ తమది ఎక్కువ కులం వాళ్లు అంటారనివాళ్లు అనే కుల దురహంకారమే హత్యకు మూలం అన్నారు నిందితులు పోలీసులు కూడబలుక్కుని చేసిన హత్య అన్నారు కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలన్నారుబాధిత కుటుంబానికి 50 లక్షలు పరిహారం ఇవ్వాలనీ రాజశేఖర్ భార్య వాణీ కి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు ఇళ్లులేని నిరుపేద కుటుంబం కావడంతో ఓ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కనీసం 5ఎకరాల భూమి ఇవ్వాలన్నారు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి ఈ హత్యలో పోలీసుల సహకారం నిర్లక్ష్యం, మానసిక వత్తిడి వాటిని నిగ్గుతెల్చాలన్నారు పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేయాలనీ డిమార్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బోడ సామేల్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ బుద్ధిష్ట బాదేపల్లి సిద్ధార్థ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్నయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శంకర్ డి.ఎస్.పి నాయకులు శివ కాంగ్రెస్ నాయకులు అనిల్ జాంగారి రవి కర్రేళ్ల సురేందర్ వెంకటయ్య బీఎస్పీ డిఎస్పి ఎమ్మార్పీఎస్ చిన్న గళ్ళ శ్రావణ్ టిఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక.

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులకు చీరల పంపిణీ**

**హాజరైన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమం**

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 23** ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలు స్తున్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులకు చీరాల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు చేపట్టారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర దూరంగా సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండోరోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దే శ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మల్రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ఎస్బీఐ పేరుతో వాట్సాప్‌లో కొత్త మోసం.. వేలాది మంది ఖాతాలు ఖాళీ!

**ఆధార్ అప్‌డేట్ చేయాలంటూ ఏపీకే ఫైల్స్‌తో సందేశాలు**

**లింక్ క్లిక్ చేయగానే హ్యాక్ అవుతున్న ఫోన్లు, ఖాళీ అవుతున్న ఖాతాలు**

**మంత్రులు, జర్నలిస్టుల గ్రూపుల్లోకి కూడా చొరబడిన హ్యాకర్లు**

**బ్యాంకు సెలవు రోజును అదునుగా చేసుకుని దాడి**

తెలంగాణలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) పేరుతో ఆదివారం ఒక్కరోజే లక్షలాది మంది వాట్సాప్‌లకు నకిలీ సందేశాలు పంపి భారీ మొత్తంలో డబ్బు కొల్లగొట్టారు. బ్యాంకులకు సెలవు దినాన్ని అదునుగా మార్చుకుని ఈ భారీ మోసానికి పాల్పడ్డారు.'ఈ రోజు అర్ధరాత్రిలోపు మీ ఆధార్ నెంబర్‌ను అప్‌డేట్ చేసుకోండి. లేదంటే మీ ఎస్బీఐ ఖాతా నిలిచిపోతుంది' అంటూ హెచ్చరికతో కూడిన సందేశాన్ని సైబర్ కేటుగాళ్లు పంపారు. ఆధార్ అప్‌డేట్ కోసం 'ఎస్బీఐ ఆధార్ అప్‌డేట్ యాప్' పేరుతో ఒక ఏపీకే ఫైల్ లింక్‌ను జతచేశారు. ఇది నిజమైన సందేశమని నమ్మిన చాలామంది, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు ఈ లింక్‌ను క్లిక్ చేసి మోసపోయారు. ఈ సందేశాన్ని పొరపాటున తెరిచిన వారి ఫోన్లలోని వాట్సాప్ గ్రూపులన్నింటిలోకి హ్యాకర్లు సులువుగా ప్రవేశించారు. జర్నలిస్టులు, మంత్రులు, చివరికి సీఎంఓ వాట్సాప్ గ్రూపులను కూడా వదల్లేదు. అనేక గ్రూపుల అడ్మిన్లను కంట్రోల్ తీసుకుని, వాటి డీపీలను ఎస్బీఐ లోగోతో మార్చేశారు. ఓ జర్నలిస్టుకు వచ్చిన సందేశాన్ని క్లిక్ చేయడంతో ఆయన ఫోన్‌లోని అన్ని గ్రూపులకు ఈ మాల్‌వేర్ వ్యాపించిందని తెలిసింది.ఈ ఏపీకే ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే ఫోన్లు హ్యాంగ్ అవ్వడం, బ్యాంకు ఖాతాల్లోని డబ్బు మాయమవడం జరిగాయి. దీంతో వేలాది మంది బాధితులు సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫైల్ ఇన్‌స్టాల్ కాగానే ఫోన్‌లోని ఓటీపీలు, ఎస్ఎంఎస్‌లు, యూపీఐ పిన్‌ల వివరాలు హ్యాకర్ల చేతికి చిక్కుతున్నాయి.

# భుజబలం కాపాడుకుందాం..!

# నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవు..!!

మనకు అండగా నిలిచే వ్యక్తిని 'కుడి భుజం' అంటాం. అంగబలానికి, అర్థబలానికి భుజబలం తోడైతే తిరుగేలేదని చెబుతాం. భుజం భుజం కలిపి.. అంటూ సమైక్యతను చాటుతాం. ఈ పద ప్రయోగాలు భుజానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయి. భుజం ఆరోగ్యంగా ఉన్నప్పుడే.. శరీరంలో చురుకైన కదలికలు ఉంటాయి. చిన్నాపెద్దా పనులు స్వతంత్రంగా చేసుకోగలం. కానీ చాలామంది భుజానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీనివల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. మనిషి తన పనులు తాను చేసుకోవాలన్నా.. ఉపాధి మార్గాలు వెతుక్కోవాలన్నా కాళ్లూ చేతులూ పనిచేయాలి. ఆ రెండు వ్యవస్థలూ సక్రమంగా ఉంటేనే మనుగడ. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం తదితర కారణాల వల్ల చిన్న వయసులోనే కీళ్లనొప్పుల బారిన పడుతున్నారు చాలామంది. ప్రత్యేకించి మోకాళ్ల నొప్పి, భుజం నొప్పితో బాధపడేవారి సంఖ్య మరింత పెరుగుతున్నది.

మోకాళ్ల నొప్పి వయోధికులలో ఎక్కువగా కనిపిస్తుండగా, భుజానికి సంబంధించిన సమస్యలు మాత్రం అన్ని వయసుల వారినీ ఇబ్బంది పెడుతున్నాయి. అదనంగా.. పోషక విలువల లోపాలు, ప్రమాదాల్లో తీవ్ర గాయాలు కూడా భుజాలను శక్తిహీనం చేస్తున్నాయి.

**ప్రధాన సమస్యలు ఇవే..**

చాలామంది భుజాల సమస్యలను ప్రారంభ దశలో పెద్దగా పట్టించుకోరు. కానీ ఓ దశకు వచ్చేసరికి.. ఓ మోస్తరు వస్తువులను కూడా పైకి లేపలేకపోతారు. చిన్నచిన్న పనులు కూడా చేసుకోలేకపోతారు. ప్రధానంగా నాలుగు రకాల రుగ్మతలు మనల్ని ఇబ్బందిపెడతాయి. అవి..

**ఫ్రోజెన్ షోల్డర్**

ఈ సమస్య ప్రధానంగా మధుమేహ రోగుల్లో కనిపిస్తుంది. ఇతరులకూ రావచ్చు. కారణం ఏమైతేనేం, భుజం కీలు చుట్టూ ఉండే 'క్యాప్సుల్' పొర బిగుసుకుపోవడం వల్ల ఫ్రోజెన్ షోల్డర్ సమస్య తలెత్తుతుంది. ఈ ఇబ్బంది 40-60 ఏండ్ల వారిలో అధికం. ప్రమాదకరం కాకపోయినా, దీర్ఘకాలం బాధపెడుతుంది.

**లక్షణాలు**

భుజం బిగుసుకుపోవడం.
కదలికలు తగ్గిపోవడం.
నిద్రలో తీవ్రమైన భుజం నొప్పి.
బట్టలు వేసుకుంటున్నప్పుడు ఇబ్బంది.
చేతులు కదిలించలేని పరిస్థితి.
స్నానంలో వీపు రుద్దుకోలేకపోవడం.

నిర్ధారణ పద్ధతి

ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. రోగి లక్షణాలను బట్టి ఎంఆర్ఐ ద్వారా నిర్ధారించే వీలుంది.

**చికిత్సా విధానం**

ప్రారంభ దశలో గుర్తిస్తే చిన్నపాటి వ్యాయామాల ద్వారా నియంత్రణలోకి తీసుకురావచ్చు. ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ చేసుకోవచ్చు. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు హైడ్రోడైలటేషన్ పద్ధతిలో ఇంజెక్షన్ సాయంతో ఉపశమనం కలిగించవచ్చు. ఏ పద్ధతులూ పనిచేయనప్పుడు షోల్డర్ ఆర్థోస్కోపీ విధానమే పరిష్కారం.

**షోల్డర్ డిస్‌లొకేషన్**

షోల్డర్ డిస్‌లొకేషన్.. దీన్నే వాడుక భాషలో భుజం కీలు జారడం, భుజం జారడం అంటారు. ఈ సమస్య ఉన్న రోగులలో భుజంలోని బంతిని పోలిన ఓ భాగం.. దాని చుట్టూ ఉండే గూడులోంచి పక్కకు జరుగుతుంది. దీంతో భుజాన్ని కదిపినప్పుడు విపరీతమైన నొప్పి కలుగుతుంది. ఈ సమస్య ఎక్కువగా 15-40 ఏండ్ల వారిలో కనిపిస్తుంది. చేతిని పైకెత్తినప్పుడు, ఆటలు ఆడుతున్నప్పుడు, నిద్రలో బరువంతా ఒకేవైపు వేసినప్పుడు కీలు జారే ఆస్కారం ఉంది. దీనివల్ల అసౌకర్యంగానూ, నొప్పిగానూ ఉంటుంది.

నిర్ధారణ పద్ధతి

ఎంఆర్ఐ ద్వారా గుర్తించవచ్చు.

**లక్షణాలు**

భుజంలో తీవ్రమైన నొప్పి.
చెయ్యి పైకెత్తలేక పోవడం.
చేతిని కదపలేకపోవడం.
బరువులు లేపలేకపోవడం.
వ్యాయామం చేయలేకపోవడం.
ఆటలు ఆడలేకపోవడం.

**చికిత్సా విధానం**

సాధారణంగా 'ల్యాబ్రమ్' అనే పొర దెబ్బతినడం వల్ల భుజంలోని కీలు గూడు జారిపోతుంది. ఈ సమస్యకు షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతి ద్వారా చికిత్స చేస్తారు. ఇక్కడ, సాధారణ సర్జరీలా పొడవైన కోత పెట్టకుండా చిన్నపాటి రంధ్రం చేసి కీలును సరిచేస్తారు. ఇది డే కేర్ సర్జరీ. దవాఖానాకు ఉదయం వెళ్లి సాయంత్రానికి డిశ్చార్జ్ అయిపోవచ్చు. ఈ చికిత్సలో కోత ఉండదు కాబట్టి, నొప్పి కూడా తక్కువే. రోగి త్వరగా కోలుకుంటారు. మూడు నాలుగు రోజుల్లోనే సొంతంగా పనులు చేసుకోవచ్చు. క్రీడాకారులు నెలల వ్యవధిలోనే మైదానంలో అడుగుపెట్టవచ్చు. నిక్షేపంగా వ్యాయామాలూ చేసుకోవచ్చు.

**షోల్డర్ ఆర్థరైటిస్**

షోల్డర్ ఆర్థరైటిస్ లేదా భుజం కీళ్ల అరుగుదల కూడా తీవ్ర సమస్యే. మోకీళు అరిగినట్టే, భుజం కీళ్లు కూడా అరుగు తాయనే విషయం చాలామందికి తెలియదు. అరవై నిండినవారిలో ఈ ఇబ్బంది అధికంగా కనిపిస్తుంది. షోల్డర్ ఆర్థరైటిస్‌కు వృద్ధాప్యమే తొలి శత్రువు.

**లక్షణాలు**

క్రమంగా భుజం నొప్పి పెరగడం.
కదలికలు తగ్గిపోవడం.
భుజం కదులుతున్నప్పుడు ఒక రకమైన శబ్దం.
రోజువారీ పనులకు ఇబ్బంది.
నిద్రలో భరించలేని నొప్పి.

**నిర్ధారణ పద్ధతి**

షోల్డర్ అర్థరైటిస్‌ను సాధారణ ఎక్స్‌రేతో నిర్ధారించవచ్చు. ఆ నివేదిక ఆధారంగా భుజంలోని కీళ్ల అరుగుదలను తెలుసుకోవచ్చు.

**చికిత్సా విధానం**

ప్రారంభదశలో కొన్నిరకాల వ్యాయామాల (ఫిజియోథెరపీ)తో పాటు మందుల ద్వారా ఉపశమనం కలిగించవచ్చు. సమస్య తీవ్రమైపోయి.. భుజం కీళ్లు ఎక్కువ అరుగుదలకు గురైనప్పుడు షోల్డర్ రీప్లేస్‌మెంట్ సర్జరీ తప్పదు. ఆ శస్త్ర చికిత్సతో రోగి సాధారణ స్థితికి వచ్చేస్తారు.



**రొటేటర్ కఫ్ టేర్స్ (భుజం కండరాల చీలిక)**

షోల్డర్ రొటేటర్ కఫ్ టేర్స్ లేదా భుజం కండరాల చీలికలు అనేవి ప్రమాదాల్లో దెబ్బతగిలినప్పుడు ఏర్పడతాయి. వయసురీత్యా వచ్చే కండరాల బలహీనత వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఈ సమస్య ఉన్నప్పుడు చేయి పైకెత్తినప్పుడు నొప్పిగా అనిపిస్తుంది. బరువులు మోయాలంటే విల విల్లాడి పోతారు.

**నిర్ధారణ పద్ధతి**

ఈ సమస్యను ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. ఎంఆర్ఐ స్కాన్ ద్వారానే కచ్చితంగా నిర్ధారించవచ్చు.

**చికిత్సా విధానం**

భుజం కండరాల్లో చీలిక చిన్నగా ఉన్నప్పుడు.. కొన్ని వ్యాయామాలు, ఇంజెక్షన్ల ద్వారా నయం చేయవచ్చు. సమస్య తీవ్రత పెరిగినప్పుడు.. షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతిలో కండరాల చీలికను కలపడానికి కుట్లు వేయవచ్చు. లోకల్ అనస్థీషియా ద్వారా లోపాన్ని సరిచేయవచ్చు. ఈ చికిత్సా పద్ధతిలో రోగిని అదే రోజు సాయంత్రానికి డిశ్చార్జ్ చేస్తారు. కాబట్టి, భుజాలకు సంబంధించి ఏ సమస్య ఉన్నా.. ధైర్యంగా చికిత్స చేయించుకోవచ్చు. ఎంత త్వరగా వైద్యులను సంప్రదిస్తే అంత మంచిది. సరైన పోషకాహారం, రోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అన్నన్ని బరువులు మోసే భుజాన్ని రక్షించుకోవడం మన బాధ్యత.

**ఇవీ జాగ్రత్తలు**

రోజువారీ వ్యాయామాల్లో భుజాల కదలికలకు సంబంధించిన కసరత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మరీ ముఖ్యంగా మధుమేహ రోగులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఇది.

క్రీడాకారులు, వ్యాయామం చేసేవారు ప్రారంభంలో భుజాలకు సంబంధించిన వామప్ ఎక్సర్‌సైజులు చేయాలి.

వారాలతరబడి భుజం నొప్పి వెంటాడు తున్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఆర్థోపెడిక్ సర్జన్‌ను సంప్రదించడం ఉత్తమం.

ప్రత్యేకించి క్రీడాకారులు.. మైదానంలో ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సా పద్ధతుల్లో భుజం నొప్పులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. చికిత్స కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయనే భయం వద్దు.

శస్త్ర చికిత్స భయంతో నాటు మందులు, అశాస్త్రీయ విధానాలు అనుసరిస్తే.. మొదటికే మోసం వస్తుంది.

## ముప్పై దాటితే..



మహిళ జీవితంలో ముప్పై ఓ మైలురాయి. ఆ అంకెను దాటితే నవ యవ్వనం నుంచి ప్రౌఢత్వం వైపు తొలి అడుగు పడినట్టే. ఇదే అదనుగా భావించి శరీర వ్యవస్థ తిరుగుబాటు చేస్తుంది. చర్మం తొలి ఫిరంగి పేలుస్తుంది. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే.. వృద్ధాప్య ఛాయలూ మొదలవుతాయి. ఇప్పటి వరకూ రకరకాల స్నానపు సబ్బులు వాడే ఉంటారు. ఇక నుంచి అవన్నీ బంద్. వాటిలోని రసాయనాలు మీ చర్మంలోని మృదుత్వాన్ని లాగేసుకుంటాయి. ఫేస్‌వాష్‌తో ఆ స్థానాన్ని భర్తీ చేయండి. సంప్రదాయ లేపనాలూ మంచే చేస్తాయి. మునుపటి నిగారింపు తగ్గిపోతూ వస్తుంది. ఆందోళన పడాల్సిన విషయమే ఇది. అలా అని, భయపడాల్సిన అవసరం లేదు. శరీరాన్ని మరింత తేమగా ఉంచడం ద్వారా.. పాత మెరుపును నిలబెట్టుకోవచ్చు. పండ్ల రసాలు, నిమ్మరసం, కొబ్బరినీళ్లు, మజ్జిగ.. తరచూ తీసుకోండి. మొక్కుబడిగా తినడం కాదు. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు ఆహారంలో భాగం చేసుకోండి. ప్రొటీన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వండి. చక్కెర మోతాదుకు కోత తప్పదు. దురలవాట్లు ఉంటే వెంటనే వదిలించుకోండి. ఆఫీస్ డెడ్‌లైన్‌లు, కుటుంబ బాధ్యతలు, వెబ్‌సిరీస్‌లు.. కారణం ఏదైతేనేం నిద్ర వేళ బాగా తగ్గిపోతున్నది. మనం నిద్రలో ఉన్నప్పుడే చర్మం తనకు తాను మరమ్మతులు చేసుకుంటుంది. కాబట్టి, నిద్రకు తగినంత సమయం కేటాయించండి.

## ఆహారంలో మార్పులు చేసుకోండి..

## మధుమేహానికి దూరంగా ఉండండి..



మన బంధుమిత్రుల్లో చాలామంది.. ప్రీడయాబెటిస్, డయాబెటిస్‌తో బాధపడటం గమనిస్తూ ఉంటాం. అనారోగ్యకరమైన ఆహారం, జీవన శైలిలో నాణ్యత లోపించడం వల్ల తలెత్తే వ్యాధి ఇది. రక్తంలో చక్కెరను నియంత్రించడమే లక్ష్యంగా.. ఆహారంలో మార్పులు చేసుకుంటే మధుమేహం పెద్దగా బాధించదు.

**సమతుల ఆహార**

డయాబెటిస్ లక్షణాలు కనిపించగానే చాలామంది కార్బొహైడ్రేట్లు తగ్గించుకోవడం మీద దృష్టిపెడతారు. అంతేకానీ, స్థూల పోషకాల గురించి ఏమాత్రం ఆలోచించరు. కార్బొహైడ్రేట్లు తగ్గించుకున్నా, దానికి తగినట్టు ఆహారంలో ప్రొటీన్లు, కొవ్వులు ఉండేలా చూసుకోవాలి. ఇన్సులిన్, థైరాక్సిన్ లాంటి హార్మోన్ల ఉత్పత్తికి కొవ్వులు చాలా అవసరం. కాబట్టి సరైన కొవ్వు పదార్థాలు తీసుకుంటేనే.. అవి చక్కెర స్థాయులను నియంత్రణలో ఉంచుతాయి. అదే సమయంలో రిఫైన్డ్ నూనెలు, జంక్‌ఫుడ్, ప్రాసెస్ చేసిన చిరుతిళ్ల లాంటి చెడు కొవ్వులను దూరం పెట్టాలి. వాటికి బదులుగా గింజలు, మొలకలు, గానుగ నూనెలు లాంటి మంచి కొవ్వులను భోజనంలో భాగం చేసుకోవాలి.

**అతిగా ఆరగించవద్దు**

అవసరమైన దానికంటే ఎక్కువ తినడం వల్ల శరీరం.. ప్రత్యేకించి క్లోమగ్రంథి ఎక్కువగా అలసిపోతుంది. ఫలితంగా ఎక్కువ మొత్తంలో ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఇన్సులిన్ సంబంధ సమస్యలకు అంటుకడుతుంది. రక్తంలోని చక్కెర స్థాయులు అదుపులో ఉండాలంటే.. ఆహార పరిమాణం మీద నియంత్రణ తప్పదు.

**బాగా నమిలి మింగాలి**

తిండి పరిమాణాన్ని అదుపులో ఉంచుకోవాలంటే ఆహారాన్ని నెమ్మదిగా నమిలి మింగాలి. దీనివల్ల చక్కెర స్థాయులు తొందరగా పెరగవు. అరగని ఆహారాన్ని పొట్టలోకి నెట్టేస్తే.. దానిని పక్వం చేయడానికి జీర్ణాశయం మరిన్ని ఎంజైములు, ఆమ్లాలు, ఇన్సులిన్ లాంటివాటిని విడుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**వ్యాయామం**

చురుకుదనం లోపించిన జీవనశైలి చిన్న వయసులోనే డయాబెటిస్‌కు దారితీస్తుంది. అదే వ్యాయామం చేస్తే శరీరంలో రక్త సరఫరా మెరుగుపడుతుంది. మన శరీరంలోని కోట్లాది కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా అందేలా చేస్తుంది.

ఉదయం నడక మొదలుకుని రోజూ కనీసం అరగంట వ్యాయామానికి కేటాయించాలి. ధనురాసనం, భుజంగాసనం లాంటి యోగ భంగిమలు డయాబెటిస్ నివారణలో ఉపయోగకరంగా ఉంటాయి.

**బాదంతో కలిపి..**

పండ్లు అదే పనిగా తింటే రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి.

## చేపతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలివే..!



చేప తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మాంసాహారులు చేపను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ అబ్రర్ ముల్తానీ పేర్కొన్నారు. చేప శరీరానికి అవసరమైన శక్తిని ఇవ్వడంతో పాటు హైక్వాలిటీ ప్రొటీన్‌ను అందిస్తుంది. సాల్మన్, ట్యూనా సార్డినెస్, ట్రూట్ వంటి చేపలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతున్నారు. చేపల్లో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీర ఎదుగుదల, ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి. నిత్యం చేపలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా శరీరానికి తక్షణ శక్తి సమకూరడంతో పాటు మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుంది. మానవ మెదడు, కండ్ల ఆరోగ్యానికీ చేపను తీసుకోవడం మేలు చేస్తుంది. శారీరక శక్తిని ఇవ్వడంతో పాటు మానసిక ఆరోగ్యానికీ చేప చేవనిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఫిష్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడం ద్వారా సమకూరే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

చేపలో ఒమెగా 3 ఆమ్లాలు
మానసిక ఆరోగ్యం మెరుగుదల
హై క్వాలిటీ ప్రొటీన్
విటమిన్ డీ